విశాలాంధ్ర

ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

గురువారం 10 ఏప్రిల్ 2025   8 పేజీలు

ఏలూరులో సీఆర్‌కు నివాళి

తణుకులో సీఆర్‌కు నివాళులర్పిస్తున్న జిల్లా నేతలు

రాజమండ్రిలో సీఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

సీఆర్ ఆశయాలు ఆదర్శనీయం

విశాలాంధ్ర-ఏలూరు: భూమికోసం, భుక్తి కోసం దేశవ్యాప్తంగా సాగిన పోరాటాలకు నాయకత్వం వహించిన భారత కమ్యూనిస్టుపార్టీ అగ్ర నాయకులు, ఆ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి చండ్ర రాజేశ్వరరావు ఆశయాలను, పోరాటాలను నేటి కమ్యూనిస్టులు ఆదర్శంగా తీసుకోవాలని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు, తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి తాటిపాక మధు పిలుపునిచ్చారు. చండ్ర రాజేశ్వరరావు 31వ వర్ధంతి ఉభయ గోదావరి జిల్లాల్లో బుధవారం నిర్వహించారు. ఏలూరు జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనంలో బండి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. రాజేశ్వరరావు చిత్రపటానికి కృష్ణ చైతన్య, ఏఐటీయుసి జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే పూలమాలవేసి నివాళులర్పించారు. ఆర్డర్ ఆఫ్ లెనిన్ అవార్డు గ్రహీత రాజేశ్వరరావు కృష్ణాజిల్లా చల్లపల్లి జమిందారీలకు వ్యతిరేకంగా భూపోరాటం చేసి వందలాది ఎకరాలు పేదలకు పంచిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. రెడ్డి శ్రీనివాస్‌డాంగే మాట్లాడుతూ భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమ వ్యాప్తికి రాజేశ్వరరావు చేసిన కృషి మరువలేనిదని పేర్కొన్నారు. రాజేశ్వరరావు త్యాగాలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని ఆయన కోరారు. బి.కె.ఎం.యు. జిల్లా అధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు 1968లో భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్(బీకేయంయు) ను దేశంలో నిర్మించి 1972లో భూసంస్కరణల చట్టం సాధించడం ద్వారా లక్షలాది ఎకరాల మిగులు భూములను పేదలకు పంచిన మహోన్నత వ్యక్తి రాజేశ్వరరావు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ప్రజాసంఘాల నాయకులు పుప్పాల కన్నబాబు, సన్నేపల్లి సాయిబాబు, కొండేటి బేబి, కడుపు కన్నయ్య,పళ్లెం కిషోర్, నాగం అచ్యుత్, బుగత జగనాథరావు, ఎ.అప్పలరాజు, బళ్ళ కనకదుర్గారావు, యర్రా వెంకటేశ్వర్లు, కొల్లూరి సుధారాణి, ఉప్పులూరి లక్ష్మి, భవాని, కె.జగన్, బేత శంకర్, ఎం. విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నూజివీడులో

తణుకులో : స్వాతంత్ర్య సమర యోధుడు,తెలంగాణ సాయుధ పోరాట ముద్దు బిడ్డ, కమ్యూనిస్టు అగ్రనేత కామ్రేడ్ చండ్ర రాజేశ్వరరావు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని సీపీఐ పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు పిలుపునిచ్చారు. సీపీఐ తణుకు పట్టణ సమితి ఆధ్వర్యంలో తణుకు వైఎస్ఆర్ పార్క్ వద్ద కామ్రేడ్ చండ్ర రాజేశ్వరరావు 31వ వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. తొలుత చండ్ర రాజేశ్వరరావు విగ్రహానికి భీమారావు పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడుతూ

▶మిగతా 2లో

క్రయ, విక్రయదారులను నిండాముంచుతున్న 'లేఖరులు'

విశాలాంధ్ర - కడియం : వారంతా అరకొర చదువులు చదివి, కన్న తల్లిదండ్రులకు భారమై, కట్టుకున్న ఇల్లాలి పాలిట శాపమై, తెల్లారితే పరిస్థితి ఏంట్రా అని ఆలోచిస్తూ, నిద్రలేని రాత్రులు గడుపుతూ, భయం భయంగా కాలం గడిపిన వారే. కానీ అది ఒకప్పటి పరిస్థితి. లగ్జరీ కార్లలో తిరుగుతూ, ఏసి ఆఫీసులో కంప్యూటర్లు, జిరాక్స్ యంత్రాలు, ప్రింటింగ్ మిషన్లు, నగదు లెక్కించు మిషన్లు, చేతిలో పనివారు, సాయంత్రం అవ్వగానే మందు, విందు, చిందులతో గెస్ట్ హౌస్ లలో పార్టీలు, విలాసవంతమైన జీవితం. ఇదీ నేటి పరిస్థితి. ఏమిటా ఈ తావీదు మహిమా అనుకుంటున్నారా? మహిమా లేదు, మంత్రాలూ లేవు. అదంతా రియల్ బూమ్ మహిమ. ఇక అసలు విషయానికి వద్దాం. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజల వద్దకే పాలన అన్నట్లుగా ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు ప్రభుత్వాలు అనేక సంస్కరణలు చేస్తూ ముందుకు సాగుతున్నాయి. ప్రతి మండల కేంద్రంలోనూ ప్రభుత్వ ఆఫీసులు నెలకొల్పి సేవలందిస్తున్న నేపథ్యంలో, కడియం గ్రామంలో రిజిస్టర్

కార్యాలయం ఏర్పాటు అవ్వడంతో పాటు డాక్యుమెంట్ రైటర్లకు లైసెన్స్ విధానం లేకపోవడంతో పైవారందరు డాక్యుమెంట్ రైటర్ల అవతారం ఎత్తడం, వారందరి పాలిట వరమైంది. స్టాంపులు కొనుగోలు చేసి తీసుకురావడం, సాక్షి సంతకాలు పెట్టడం, బ్యాంకుల్లో చలానాలు కట్టడం, ఈసీలు తీయించడంతో ప్రారంభమైన వీరి జీవితం ఒక్కొక్క సమయంలో సబ్ రిజిస్ట్రార్లను బెదిరించే స్థాయి నుండి మేము చెప్పిందే చేయాలి, మేము అనుకున్నదే జరగాలంటూ ఇటీవల ఒక డాక్యుమెంట్ రైటర్ రిజిస్ట్రేషన్ కార్యాలయానికి తాళం వేసి విధులకు ఆటంకం కలిగించినట్లుగా గుసగుసలు వినిపిస్తున్నాయి. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా భూమార్పిడి, అక్రమ, నకిలీ రిజిస్ట్రేషన్లు జరిగాయానే వదంతుల్లో కడియం రిజిస్ట్రార్ కార్యాలయం పేరు కూడా వినిపించిన విషయం విధితమే. అమ్మే వాడిది అవసరం, కొనేవాడిది ఆనందం, ఇదే వీరి పాలిట పరమానందం. ప్రతి చిన్న విషయాన్ని భూతద్దంలో చూపుతూ, డాక్యుమెంట్ సరిగా లేదు, కుటుంబ సభ్యులు అందరూ రావాలి, సర్వే నంబర్ తప్పుగా ఉంది, సబ్ డివిజన్ కాలేదు, ఫ్యామిలీ సర్టిఫికెట్ కావాలి, రిజిస్టర్ ఒప్పు కోవడం లేదు ఇలా అనేక సాకులు చూపిస్తూ దోచేస్తున్నారు. అక్రమ దోపిడీ సొమ్ములతో మెడికల్ సీట్లు కొని తమ

▶మిగతా 2లో

ఆక్వా రంగాన్ని ఆదుకోవాలి

విశాలాంధ్ర - అమలాపురం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో అతిపెద్ద ఆర్థిక వాటా ఉన్న ఆక్వా రంగాన్ని ఆదుకోవాలని సీపీఐ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కార్యదర్శి కె. సత్తిబాబు డిమాండ్ చేశారు. సీపీఐ చేపట్టిన ప్రచార జాతాలో భాగంగా మండపేటలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆక్వా రంగం నష్ట నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా విద్యుత్ పిపిపి భాగస్వామ్యంతో అందించాలని, సీడు, ఫీడు, ఇతర వినియోగ పరికరాలు 30శాతం సబ్సిడీపై

అందించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రొయ్యలు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి

▶మిగతా 2లో

ఇళ్ళ నిర్మాణాలను వేగవంతం చేయాలి

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర -భీమవరం: బలహీనవర్గాల ఇళ్ళ నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా గృహ నిర్మాణ శాఖ ఇఇలు, డిఇలు, ఎఇలు, తహసిల్దార్ లు, ఎంపీడీవోలతో బలహీనవర్గాల గృహ నిర్మాణాలపై సమీక్షించారు. ఈ

సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సొంత ఇల్లు కట్టుకోవాలనేది జీవితకాలం కల అని, వారి కలను మీ ద్వారా నెరవేర్చేందుకు కృషి చేయడం ఎంతో అదృష్టంగా భావించాలన్నారు. ప్రభుత్వం ఎంతో ఆర్థిక భారంతో ఉన్నా మధ్యతరగతి

▶మిగతా 2లో

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర-టి నరసాపురం: పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని ఐసిడిఎస్ చింతలపూడి ప్రాజెక్టు అధికారిణి పి. మాధవి తెలిపారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడీఓ జి. మణి కుమారి అధ్యక్షతన పౌష్టికాహార పక్షోత్సవంపై అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాధవి మాట్లాడుతూ పౌష్టికాహార పక్షోత్సవం ఏప్రిల్ 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు ప్రతి అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించాలని తెలిపారు. పౌష్టికాహార పక్షోత్సవం కార్యక్రమంలో భాగంగా మొదటి 1000 రోజులు తల్లి బిడ్డ ఆరోగ్యం,గర్భిణీలు తీసుకోవలసిన ఆహారం, పిల్లల పెరుగుదలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆమె తెలిపారు. సుపోషణ పంచాయతీలు, విలేజ్ లెవెల్ చైల్డ్ ప్రొడక్షన్ కమిటీలు చేయవలసిన కార్యక్రమాల గురించి ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖాధికారిణి ఎస్ కళ్యాణి, పంచాయతీల విస్తరణాధికారి బి. శ్రీనివాస్, సూపర్వైజర్లు ఎం. లక్ష్మీ, జి.ఉషారాణి,అంగన్వాడీ కార్యకర్తలు, మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన

విశాలాంధ్ర- ఉండి : ఈనెల 11వ తేదీన స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశాల మేరకు సమాచార హక్కు చట్టంపై(ఆర్.టి.ఐ) స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో అవగాహన, ర్యాలీ నిర్వహించనున్నట్టు తహసీల్దారు కే. నాగార్జున తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కార్యక్రమానికి సమాచార పౌర సంబంధాల అధికారులు, ఆర్. టి. ఐ కార్యకర్తలు, ప్రజలు, స్వచ్ఛంద సేవా సంస్థల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

మెగా డి.ఎస్.సి.కి ఉచిత శిక్షణ

విశాలాంధ్ర-ఏలూరు: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, బి.సి సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో మెగా డి.ఎస్.సి -2025 పరీక్షలకు టెట్‌లో అర్హత సాధించిన బి.సి, ఎస్.సి, ఎస్.టి మరియు ఇ.డబ్ల్యు.ఎస్ (ఇ.బి.సి) అభ్యర్థులు ఇంటి వద్దనుంచే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ఇచ్చే ఆన్లైన్ లింక్ ద్వారా ఏ సమయంలోనైనా స్మార్ట్ ఫోన్ సహాయంతో ఉచిత కోచింగ్ ను పొందవచ్చని జిల్లా బి.సి. సంక్షేమ శాఖ అధికారి ఆర్.వి. నాగరాణి తెలిపారు. ఉచిత ఆన్లైన్ కోచింగ్ కొరకు ఏలూరు జిల్లా కు చెందిన అర్హులైన అభ్యర్థులు వారి,10 వ తరగతి, ఇంటర్,డిగ్రీ, టి.టి.సి,బి.ఎడ్, కుల,ఆదాయ నివాస ధృవ పత్రములు, ఆధార్ కార్డ్, 2 -పాస్ పోర్ట్ సైజ్ ఫోటోస్,టెట్ లో అర్హత సాదించిన మార్కుల జిరాక్స్ కాపీలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు.పూర్తి చేసిన దరఖాస్తులను అభ్యర్థులు స్వయముగా జిల్లా బి.సి సంక్షేమం, సాదికారిత అధికారి, కలెక్టరేట్ కాంపౌండ్, ఏలూరు వారి కార్యాలయములో సమర్పించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వారు కల్పించిన ఈ సదవకాశం ఏలూరు జిల్లా అభ్యర్థులు ఉపయోగించుకోవాలని బి.సి స్టడీ సర్కిల్, ఏలూరు సంచాలకులు తెలిపారు. ఇతర వివరములకు ఫోన్: 8686180018 ద్వారా సంప్రదించవచ్చన్నారు.

వేగవంతం చేయాలి (1వ పేజీ తరువాయి)

కుటుంబాల కలలను నెరవేర్చడానికి అదనపు సహాయాన్ని అందిస్తున్నదని ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలు సద్వినియోగం చేసుకుని గృహ నిర్మాణాలను పూర్తి చేసుకునేందుకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. రానున్న పది రోజుల్లో రాష్ట్రంలో కనీసం 10వ స్థానంలో ఉండేలా కృషి చేయాలని ఆదేశించారు. తహసిల్దారులు, ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో పర్యటించి స్టేజ్ కన్వర్షన్ కు కృషి చేయాలన్నారు. జూమ్ కాన్ఫరెన్సు కలెక్టరేట్ నుండి జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి జి.పిచ్చయ్య పాల్గొన్నారు.

ఆదుకోవాలి (1వ పేజీ తరువాయి)

దళారుల బారి నుంచి రైతులను ఆదుకోవా లని కోరారు. వందేమాతరం గీత రచయిత బంకిం చంద్ర చటోపాధ్యాయ వర్ధంతి సందర్భంగా ఆయనకు సత్తిబాబు నివాళి అర్పించారు. 1880 సంవత్సరంలో చటోపాధ్యాయ రచించిన వందేమాతరం గీతాన్ని బ్రిటిష్ వారు నిషేధించారని, ఆ కాలంలో ఎవరైనా వందేమాతరం గీతం ఆలపిస్తే జైలుశిక్ష విధించేవారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నిమ్మకాయల శ్రీనివాసరావు, భారతీయ కేతు మస్టర్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ, కామేశ్వరరావు, మండల కార్యదర్శి సిహెచ్ ప్రసాద్, జిల్లా పార్టీ సమితి సభ్యులు మట్టపర్తి సత్యనారాయణ, ఉగ్గిరాల నాగరాజు, ఉగ్గిరాల నవీన్, నవరపు సత్యనారాయణ, గంగేటి వెంకటేశ్వరరావు, పలువురు పార్టీ కార్యకర్తలు, ఏఐటీయూసీ సభ్యులు హాజరయ్యారు.

లేఖరులు (1వ పేజీ తరువాయి)

పిల్లలను చదివించిన ఘనులు కూడా ఉన్నారు. అంగరంగ వైభవంగా వివాహాలు చేసి, లక్షల్లో నగదు, ఎకరాల భూములు, అపార్ట్మెంట్లలో ఫ్లాట్లు కట్నాలుగా ఇచ్చిన దోపిడీ దారులు ఉన్నారు. కొనేవాడు, అమ్మే వాడు ఇరువురి వద్ద రిజిస్ట్రేషన్ సమయంలో చేతినిండా డబ్బులు ఉండటంతో వారు అడిగిన దానికి అడిగినంత సొమ్ములు ఇచ్చి పని ముగించేసుకుంటున్నారు. ఒక్కొక్క రోజు వీరి ఆదాయం లక్షలు దాటుతుందంటే నమ్మ శక్యం కాదు. సాధారణంగా ప్రజానీకానికి ఏ ప్రభుత్వ కార్యాలయంలో పని ఉన్నా నేరుగా వెళ్లి అక్కడున్న సిబ్బంది ద్వారా పనులు పూర్తి చేసుకోవడం ఎంతో కొంత సమర్పించుకోవడం పరిపాటి. కానీ రిజిస్ట్రార్ ఆఫీసులో అలా కాదు. ఎవర్ని సంప్రదించాలో తెలియదు, ఒకవేళ ఎవరినైనా(సిబ్బందిని) అడిగితే నిర్లక్ష్యపు సమాధానం చెప్పడమే కాదు వారికి అనుకూలమైన డాక్యుమెంట్ రైటర్ లను సంప్రదించాలని ముక్తసరి సమాధానం చెప్పడంతో చేసేది లేక డాక్యుమెంట్ రైటర్లను ఆశ్రయిస్తారు. ఈ విధానం వల్లే వీళ్ళ పాలిట వరంగా మారింది. ఎంతో కొంత మార్పు రావాలంటే హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం ద్వారా కొంత మేలు జరిగే అవకాశం ఉంటుంది. లేఖరుల విలాసవంత మైన జీవితాలు, ఖరీదైన పిల్లలు చదువులు, ఎకరాల భూముల కొనుగోళ్ళ, ఇరిగేషన్, లంక, ప్రభుత్వ భూముల మార్పిడి, అక్రమ రిజిస్ట్రేషన్ లు తదితర వ్యవహారాలపై సంబంధిత ఉన్నతాధికారులు కలుగ జేసుకుని విచారణ చేపట్టి నిజాలు నిగ్గు తేల్చాలని మండల ప్రజలు ముక్త కంఠంతో కోరుతున్నారు.

ఆదర్శనీయం

(1వ పేజీ తరువాయి)

పీడిత, తాడిత అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, భూమి కోసం భుక్తి కోసం శ్రమజీవుల విముక్తి కోసం బెనారస్ యూనివర్సిటీలో తన వైద్య విద్యను సైతం వదిలి కమ్యూనిస్టు ఆశయ సాధన కోసం, శ్రమ జీవుల అభ్యున్నతి కోసం తుదిశ్వాస వీడే వరకు చండ్ర రాజేశ్వరరావు పనిచేశారని కొనియాడారు. దున్నే వాడిదే భూమి అన్న నినాదంతో లక్షలాది ఎకరాల బంజరు భూములు పేదలకు పంచడంలో చండ్ర రాజేశ్వరరావు పాత్ర మరువలేనిదన్నారు. ఈ కార్యక్ర మంలో సీపీఐ తణుకు పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు, ఏ.పీ.మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సికిలే పుష్పకుమారి, ప్రముఖ కవి కోసూరి గాంధీ, సీపీఐ నాయకులు పుట్టా అమ్మిరాజు, బొద్దాని మురళి కృష్ణ, మందుల ముత్యయ్య, బొద్దాని కృష్ణ కిషోర్, పత్తి రాజశేఖర్ , పెన్మెత్స రాజు, సబ్బు నాగేశ్వరరావు, బొద్దాని అప్పారావు, నుదగల అప్పారావు , బొబ్బిలి మురళీ, నూనె రాధా కృష్ణ, అక్కిన నాగేశ్వరరావు, దేవాని వెంకటరత్నం, సారిపల్లి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

రాజమండ్రిలో: రాజమండ్రి సీపీఐ కార్యాలయంలో నగర కార్యదర్శి వి.కొండలరావు అధ్యక్షతన సీఆర్ వర్ధంతి నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన తాటిపాక మధు మాట్లాడుతూ 1914 జూన్ 6న ఆంధ్ర రాష్ట్రంలో మారుమూల గ్రామమైన కృష్ణాజిల్లా మంగళాపురంలో పుట్టిన కామ్రేడ్ సి ఆర్ ప్రపంచస్థాయి నేతగా ఎదిగారని అన్నారు. దేశ స్వతంత్రం కోసం వివిధ దశల్లో జరిగిన ప్రజా ఉద్యమాలకు ఆయన నాయకత్వం వహించారని కొనియాడారు. చల్లపల్లి జమిందార్ ఆక్రమణలో ఉన్న వేలాది ఎకరాలను వివిధ రూపాలలో పోరాటం చేసి పేదలు, వ్యవ సాయ కార్మికులకు పంపిణీ చేశారన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో ప్రజాసంఘాల నిర్మాణానికి సిఆర్ అందించిన నిర్మాణ సూత్రాలు ఈనాటికీ శిరోధార్యంగా ఉన్నాయన్నారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి, జట్లు లేబర్ యూనియన్ అధ్యక్షులు కుండ్రపు రాంబాబు మాట్లాడుతూ చండ్ర రాజేశ్వరరావు 25 సంవత్సరాలు సుదీర్ఘంగా సీపీఐ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారంటే ఆయన సైద్ధాంతిక, నిర్మాణ దక్షత అందరికీ ఆదర్శప్రాయం అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి సప్ప రమణ, టౌన్ కమిటీ సభ్యులు నల్లా రామారావు, పి. లావణ్య, టి.నాగేశ్వరరావు, తాడితోట కార్యదర్శి వానపల్లి సూర్యనారాయణ, ఏఐవైఎఫ్ నగర ప్రధాన కార్యదర్శి పి. త్రిమూర్తులు, సిపిఐ తాడితోట శాఖ సహాయ కార్యదర్శి రామరాజు, జట్ల సంఘం అధికార సభ్యులు పి. దేవుడు బాబు, బాలకృష్ణ, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నూజివీడులో నూజివీడు పట్టణ సమితి ఆధ్వర్యంలో సీఆర్‌కు నివాళులర్పించారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు చలసాని వెంకట రామారావు మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం దేశవ్యాప్తంగా సాగిన పోరాటాలకు నాయకత్వం వహించిన సీపీఐ అగ్ర నాయకులు, మాజీ ప్రధాన కార్యదర్శి చండ్ర రాజేశ్వరరావు ఆశయాలను, పోరాటాలను నేటి కమ్యూనిస్టులు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. సుదీర్ఘకాలం సీపీఐకి కార్యదర్శిగా పనిచేసి ప్రపంచంలో కమ్యూనిస్టు ఉద్యమ వ్యాప్తికి కృషిచేసిన చండ్ర రాజేశ్వరరావు చల్లపల్లి జమిందారుకు వ్యతిరేకంగా భూపోరాటం చేసి వేలాది ఎకరాలు పేదలకు పంచిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. రాజేశ్వరరావు పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని మతోన్మాదులకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి చాట్ల పుల్లారావు, సిపిఐ పట్టణ నాయకులు పల్లె ప్రేమ్ కుమార్, పి. ప్రవీణ్, టీడీపీ పట్టణ ఉపాధ్యక్షుడు టి. ప్రదీప్ కుమార్, చలసాని వీరభద్రరావు, ఒగ్గు ముఖర్జీ, రంగా తదితరులు పాల్గొన్నారు.

ఆహార పదార్థాల కల్తీతో క్యాన్సర్

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: ఆహార పదార్థాల కల్తీ వల్ల క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆత్మబంధువులం సేవా సంఘం ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని డిఆర్.గోయెంకా మహిళా డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో ఉచిత కేన్సర్ పరీక్ష శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళల్లో అత్యధికంగా కేన్సర్ కేసులు నమోదు అవుతున్నాయన్నారు. ఇటీవల ఉంగుటూరులో నిర్వహించిన శిబిరంలో ఆరుగురు క్యాన్సర్ బాధితులను గుర్తించినట్టు తెలిపారు. శరీరంలో గడ్డలు కనిపిస్తే వెంటనే పరీక్షలు చేయించుకోవాలని, అశ్రద్ధ చేయడం వల్ల ప్రాణాలపైకి వస్తుందన్నారు. ఆహార పదార్థాల కల్తీని ఆపవలసిన అవసరం ఉందన్నారు. ఒక్క కేన్సర్ పరీక్షకు రూ.10వేల ఖర్చు అవుతుందన్నారు. కేన్సర్ శిబిరాల నిర్వహణ ఖర్చుతో కూడుకున్నప్పటికీ ఇటువంటి శిబిరాలు తాడేపల్లిగూడెంలో ఏర్పాటు చేసినందుకు గర్వపడుతున్నామన్నారు. ఆత్మ బంధువులం సేవా సంఘం వారికి మరిన్ని సేవలు చేసే అవకాశం కల్పించాలన్నారు. ఆత్మబంధువులం సేవా సంఘం వ్యవస్థాపకులు ఉషాకిరణ్, అధ్యక్షుడు విజ్జు దుర్గాప్రసాద్, బీవీఆర్ కళా కేంద్రం వ్యవస్థాపకులు బుద్దాల వెంకట రామారావు, అడబాల నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మాది రైతు ప్రభుత్వం

డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు

విశాలాంధ్ర- ఉండి : కూటమి ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని స్థానిక ఎమ్మెల్యే శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు అన్నారు. స్థానిక మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రఘురామ కృష్ణంరాజు బుధవారం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా జరిగిన సభకు మండల వ్యవసాయ అధికారి బి. సంధ్య అధ్యక్షత వహించారు. ఈ సభను ఉద్దేశించి రఘురాం కృష్ణంరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుకు మేలు చేసే ప్రభుత్వమని అన్నారు. రైతులు అమ్మిన ధాన్యానికి 48 గంటల్లోపే వారి ఖాతాలో సొమ్ములు జమవుతాయని పేర్కొన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో రైతులు నానా అవస్థలు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. నెలలు గడిచిన ధాన్యం డబ్బులు రైతుల ఖాతాలో జమ అయ్యేది కాదని విమర్శించారు. అనంతరం సబ్సిడీపై వరి రైతులకు ట్రాక్టర్లు పవర్ స్ప్రేలు వివిధ వ్యవసాయ యాంత్రిక వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆకివీడు ఏడిఏ శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారి బి. సంధ్య, జనసేన పార్టీ ఉండి నియోజకవర్గ ఇన్చార్జి జుత్తిగ నాగరాజు, టిడిపి మండల అధ్యక్షులు కరిమేరక నాగరాజు, రైతులు, రైతు సోదరులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సబ్సిడీపై వ్యవసాయ యంత్రాల పంపిణీ

విశాలాంధ్ర -ఉండి : వరి రైతులకు సబ్సిడీపై వ్యవసాయ యంత్రాలు, మినుములు, పెసలు పంపిణీ కార్యక్రమానికి స్థానిక మార్కెట్ యార్డు లో బుధవారం శ్రీకారం చుట్టారు. మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన వరి రైతులకు 50% సబ్సిడీపై మినుములు, పెసలు, వ్యవసాయ యంత్రాలను ఏడిఏ శ్రీనివాసరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏడిఏ శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారి సంధ్య మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై యంత్రాలను, విత్తనాలను పంపిణీ చేస్తుందన్నారు. వ్యవసాయంలో వస్తున్న వినూత్న మార్పుల కారణంగా యాంత్రీకరణ వైపు రైతులు మొగ్గు చూపుతున్నారని వెల్లడించారు. రైతులు యాంత్రికం వినియోగించి అధిక దిగుబడులు సాధించాలని ఆకాంక్షించారు. వివిధ గ్రామాలకు చెందిన రైతులకు మినీ ట్రాక్టర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ఉండి నియోజకవర్గ ఇన్చార్జి జుత్తిగ నాగరాజు, సర్పంచ్ కేశన శాంతి కుమారి, బలుసులరావు, వ్యవసాయ అధికారులు , రైతులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

విశాలాంధ్ర -జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్‌కు కార్మికులు వినతి

పత్రం సమర్పిం చారు. బుధవారం శాసనసభ్యులు ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఏర్పాటు చేశారు. మున్సిపల్ ఉద్యోగ కార్మికుల వేతనాలు చెల్లింపు, పనుల అప్పగింత, నిర్వహణ సాంఘిక భద్రత మున్సిపల్ శాఖ పూర్తి బాధ్యతలు ఉండాలని, ప్రైవేట్ ఏజెన్సీగా అప్పజెప్పొద్దని, ఆప్కాస్ ఔట్సోర్సింగ్ పారిశుద్ధ్య ఇంజనీరింగ్ కార్మికులను ఎన్ఎంఆర్ లు, ఉద్యోగ కార్మికులను పర్మినెంట్ చేయాలని అప్పటివరకు మినిమం స్కేల్ 35 వేల రూపాయలు ఇవ్వాలని, పర్మినెంట్ కార్మికులకు గత మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న సరెండర్ లీవులు ఎన్కాష్మెంట్ మరియు పెండింగ్ లో ఉన్న హెచ్ఆర్ఏడిఏ సత్వర విడుదల చేయాలని ,పారిశుద్ధ్య ఇంజనీరింగ్ ఒప్పంద సిబ్బందికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపు చేయాలని, పలు డిమాండ్లతో వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు కూనపాముల విగ్నేష్, జంగారెడ్డిగూడెం మండల ఏఐటియుసి కార్యదర్శి కుంచె వసంత రావు, ఇంజనీరింగ్ విభాగం అధ్యక్షులు కంతేటి వెంకట్రావు, బొక్క శీను, సుబ్బారావు, కొత్తూరు శీను, ఎల్ ప్రసాద్, కార్మికులు పాల్గొన్నారు.

గాలులతో దెబ్బతిన్న పంటలు

విశాలాంధ్ర-లింగపాలెం: లింగపాలెం మండలంలో రెండు రోజులుగా వీచిన ఈదురు గాలులకు మొక్కజొన్న,అరటి బొప్పాయి చెట్లు పడిపోయాయి. మండలంలో 25 ఎకరాలలో అరటి, 50 ఎకరాలలో మొక్కజొన్న తోటలు, దాదాపు 2వేల బొప్పాయి చెట్లు నేలకొరిగినట్లు అధికారులు తెలిపారు. అరటి తోటలకు అధిక నష్టం వాటిల్లినట్లు రైతులు వాపోతున్నారు. మొక్కజొన్న తోటలు పడిపోయినప్పటికీ

కండెలు తయారవ టంతో ఎటువంటి నష్టం లేదని అధికారులు తెలిపారు. బొప్పాయి, అరటి చెట్లు పడిపోవటం వల్ల అధిక నష్టం వాటిల్లినట్లు రైతులు అధికారులకు ఫిర్యాదు చేశారు. గాలుల వల్ల విద్యుత్ వైర్లు తెగిపడటంతో విద్యుత్ సరఫరాకు అంత రాయం వాటిల్లింది. తెగిపడిన వైర్లను సరిచేసి విద్యుత్ సరఫరాలను పునరుద్ధరించడంలో సంబంధిత సిబ్బంది శ్రమించాల్సి వచ్చింది.

కొత్తపల్లిలో రీ సర్వే

విశాలాంధ్ర-లింగపాలెం: రీసర్వే రెండో ఫేజ్‌లో కొత్తపల్లి గ్రామాన్ని ఎంపిక చేసినట్లు లింగపాలెం మండల రీసర్వే డిప్యూటీ తహసిల్దార్ నాగబాబు, సర్వేయర్ ప్రేమ్‌కుమార్ తెలిపారు. సర్వే నిర్వహించ డానికి చాట్రాయి మండలం నుంచి 10 మంది గ్రామ సర్వేయర్లను అదనంగా నియమించారు. సర్వే నిర్వహించే విధానంపై వీరికి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా రీసర్వే డిప్యూటీ తహసిల్దార్ సర్వేయర్లకు పలు సూచనలు చేశారు. సర్వేను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ మాణిక్యాలరావు, కొత్తపల్లి గ్రామ రెవెన్యూ అధికారి రాంబాబు,మండల సర్వేయర్ రామాంజనేయులు పాల్గొన్నారు.

ప్రజా వేదికలో చింతలపూడి ఎమ్మెల్యే

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: గ్రామాల్లో, పట్టణాల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి మండలంలోని వివిధ శాఖల అధికారులు సమన్వయంతో, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ తెలిపారు.

బుధవారం జంగారెడ్డిగూడెం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశంలో మున్సిపల్ మండల స్థాయి అధికారులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ ధర పెంపు తక్షణమే ఉపసంహరించుకోవాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు

విశాలాంధ్ర -తణుకు: గ్యాస్ సిలిండర్‌కు యాభై రూపాయలు పెంచుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రజలకు మోయలేని భారమని తక్షణమే పెంచిన గ్యాస్ ధరలు ఉపసంహరించుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు డిమాండ్ చేశారు. గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ బుధవారం సిపిఐ తణుకు పట్టణ సమితి ఆధ్వర్యంలో తణుకు నరేంద్ర సెంటర్ వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నానుద్దేశించి భీమారావు మాట్లాడుతూ అన్ని నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటి సామాన్య, పేద, మధ్య తరగతి ప్రజల జీవనం దుర్భంరంగా మారిందన్నారు. ఉపాధి అవకాశాలు సన్నగిల్లి సరైన ఆదాయం లేక జీవనోపాధి అతికష్టంగా వుంటున్న పరిస్థితుల్లో పెరిగిన గ్యాస్ ధరలు పేదలకు తీవ్ర శరాఘాతం కానున్నాయన్నారు. సీపీఐ తణుకు పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు మాట్లడుతూ అధిక ధరలు అరికడతాం, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గిస్తామంటూ వాగ్దానాలు గుప్పించి అధికారం లోకి వచ్చిన మోడీ ధరలు తగ్గించడంలో పూర్తిగా విఫలం చెందారన్నారు. ఏపీ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సికిలే పుష్పకుమారి, సీపీఐ నాయకులు పుట్టా అమ్మిరాజు, బొద్దాని మురళి కృష్ణ,మందుల ముత్తయ్య,బొద్దాని కృష్ణ కిషోర్,పత్తి రాజశేఖర్,పెన్మెత్స రాజు,సబ్బు నాగేశ్వరావు,బొద్దాని అప్పారావు,నుడగల అప్పారావు,బొబ్బిలి మురళీ, నూనె రాధా కృష్ణ, అక్కిన నాగేశ్వరావు, దేవాని వెంకటరత్నం, సారిపల్లి శ్రీరామ్ తదితరులు ధర్నాకు నాయకత్వం వహించారు.

జంగారెడ్డిగూడెం: అంతర్జాతీయ స్థాయిలో క్రూడాయిల్ ధరలు తగ్గినప్పటికీ దేశంలో బిజెపి ప్రభుత్వం పేద, మధ్య తరగతి సామాన్య ప్రజలపై భారం మోపడానికి వంట గ్యాస్ ధరలు పెంచడం దుర్మార్గమని సీపీఐ మండల కార్యదర్శి జంపన వెంకటరమణ రాజు అన్నారు. మోదీ పేద, మధ్య తరగతి ప్రజలను విస్మరించి పాలన చేస్తున్నారని ప్రజల జీవనస్థితిగతులను దృష్టిలో

ఉంచుకొని పెంచిన గ్యాస్ ధరలను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం జంగారెడ్డి గూడెం పట్నంలో సౌభాగ్య థియేటర్ సెంటర్ వద్ద ధర్నా నిర్వహిం చారు. స్థానిక సీపీఐ కార్యాలయం నుంచి ప్రదర్శనగా వచ్చిన కార్యకర్తలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు, గ్యాస్ ధర పెంపుదలకు నిరసనగా నినా దాలు చేశారు. ఈ సందర్భంగా రమణరాజు మాట్లాడుతూ దేశంలో ఆర్థిక అంతరాలు పెరిగి పేదవాడు బతకలేని పరిస్థితికి వచ్చిన స్థితిలో ప్రభుత్వం గ్యాస్ ధర పెంచడం మూలుగుతున్న నక్కపై తాటిపండు పడ్డ సామెతగా ఉందన్నారు. పెంచిన గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు అయితా సురేష్, కుంచె వసంతరావు,గొలిమే బాల యేసు, లోట్టి వెంకటేశ్వరరావు, తాళ్లూరి నాగరాజు, బత్తిన పెద్ద అప్పలరాజు, చిల్లంత రాజుల శ్రీను, జగన్నాధ కృష్ణ, కొప్పిశెట్టి నూకరాజు, కట్టా సీనయ్య, జగన్నాథ హనుమంతు, తదితరులు పాల్గొన్నారు

చింతలపూడి: కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని సిపిఐ మండల కార్యదర్శి తుర్లపాటి బాబు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ బండపై రూ.50 అదనపు భారాన్ని మోపడాన్ని నిరసిస్తూ స్థానిక ఫైర్ స్టేషన్ సెంటర్ వద్ద నిరసన తెలియచేశారు. ఈ సందర్భంగా తొర్లపాటి బాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలను అదుపు చేయడంలో విఫలం చెందిందని అన్నారు. దానికి తోడు ఇప్పుడు గ్యాస్ పై రూ.50పెంచడం ద్వారా సామాన్య, మధ్యతరగతి

ప్రజలకు తీవ్రమైన భారమవుతుందని పెంచిన 50 రూపాయలను తక్షణం తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల గురవయ్య, మండల సహాయ కార్యదర్శి దొంత కృష్ణ, మండల కమిటీ సభ్యులు ఎస్.కె కాలేశా, ఏఐవైఎఫ్ జిల్లా కోకన్వీనర్ తొర్లపాటి రాజు, ఎస్కే మస్తాన్, ఎస్కే లాల్‌బి, మాణిక్యాలరావు, ఎం.శ్రీనివాసరావు, ఎం.వెంకటేశ్వరరావు,రామకృష్ణ గట్టు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ జయంతి కరపత్రం ఆవిష్కరణ

విశాలాంధ్ర-ఏలూరు: ఈనెల 14న స్థానిక మూడవ డివిజన్ నవాబుపేట కెనాల్ రోడ్డు లో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు టిడిపి ఎస్.సి. సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాలా బాలాజీ పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకుని స్థానిక శాసనసభ్యులు బడేటి చంటి క్యాంపు కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలకు సంబంధించిన కరపత్రాలు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బడేటి చంటి మాట్లాడుతూ సమాజంలోని అంటరానితనాన్ని నిర్మూలించేందుకు అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదన్నారు. ఈనెల 14వ తేదీన నిర్వహించే అంబేద్కర్ జయంతి వేడుకలలో ప్రజాప్రతినిధులు,రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు, ఉద్యోగ సంఘాల నాయకులతో పాటు,ఉద్యోగులు,ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మూడవ డివిజన్ చనపతి వెంకటరమణ, యు.రూపేష్, జాలా శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

FEDBANK
FINANCIAL SERVICES LIMITED

ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: యూనిట్ నం.1101, 11వ అంతస్తు, సిగ్నస్, ప్లాట్ నం.71 ఎ, పోవై, పాస్పోలి, ముంబై-400087

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ("ది యాక్ట్") & ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 ("ది రూల్స్" నిబంధనల కింద

ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ (ఫెడ్‌ఫినా) అధీకృత అధికారియైన దిగువ సంతకందారు చట్టం యొక్క సెక్షన్ 13(2) కింద నిబంధనల 3తో చదివే చట్టంలోని సెక్షన్ 13(12 కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ నోటీసు అందిన తేదీనుంచి 60 రోజుల్లోగా సదరు నోటీసు(లు)లో పేర్కొన్నట్లుగా మొత్తం బకాయిని చెల్లించవలసిందిగా ఈ కింది రుణగ్రహీత(లు)కు పిలుపునిస్తూ డిమాండ్ నోటీసు(లు) జారీ చేయడమైనది. రుణగ్రహీత(లు) డిమాండు నోటీసు(ల)ను స్వీకరించకుండా తప్పించుకుంటున్నారని దిగువ సంతకందారు సహేతుకంగా విశ్వసిస్తున్నారు కాబట్టి నిబంధనల ప్రకారం గోడకు అతికించడం మరియు ప్రచురించడం ద్వారా నోటీసు అందజేత అమలు చేయబడుతున్నది. డిమాండు నోటీసు(ల)లోని అంశాలు ఈ క్రింద క్రింద సంగ్రహించబడ్డాయి:-

వ. నం.	రుణగ్రహీత/సహ-రుణగ్రహీతల పేరు ఒకవేళ అయితే ఆస్తి హక్కుదారు	హామీగా పెట్టిన ఆస్తులు/తనఖా ఆస్తుల వివరాలు	చట్టం లోని 13(2) కింద డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం బకాయి
1	రుణ ఖాతా నెం. **FEDKKISTL0504406** **1.సూర్య డెయిరీ ఫామ్ దీనియొక్క యజమాని ద్వారా (రుణగ్రహీత),** డోర్ నం.5-248, సాగర్ స్ట్రీట్, పంచాయతీ వెనుకపక్క రామవరం గ్రామం, జగ్గంపేట మండలం, కాకినాడ-533435 **2. శ్రీమతి కాపవరపు సూర్యకుమారి తండ్రి స్వామి పిన్నంరెడ్డి (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3. శ్రీ కాపవరపు సంజయ్ తండ్రి వెంకటేశ్వరరావు కాపవరపు (సహ-రుణగ్రహీత) ఇద్దరి నివాసం:** డి.నం.2-20, జగ్గంపేట మండలం, మర్రిపాక, కాపుల రామాలయం, జగ్గంపేట-533435	తూర్పుగోదావరి జిల్లా, జగ్గంపేట మండలం, జగ్గంపేట ఎస్ఆర్ఓ, మర్రిపాక గ్రామం మరియు గ్రామ పంచాయతీ, గ్రామకంఠం సర్వే నం.168 నందు డి.నం. 2-13(పన్ను రశీదు ప్రకారం) ఆధారంగా ఉన్న ఇంటితో పాటు 255 చదరపు గజాలు లేదా 213.21 చదరపు మీటర్ల విస్తీర్ణపు ఆస్తి మొత్తంగా. హద్దులు: తూర్పు: 16గజాలు: కాపవరపు పద్దరాజుకు చెందిన గోడ, పడమర: 18 గజాలు: రాజావీధి, ఉత్తరం: 15 గజాలు: రాజావీధి, దక్షిణం: 15 గజాలు: గొల్లపల్లి మాణిక్యాలరావుకు చెందిన ఇల్లు.	తేదీ: 18-03-2025 తేదీ: 18.03.2025 నాటికి రూ.21,19,165.75/-(ఇరవై ఒక్క లక్షల పంతొమ్మిది వేల నూట అరవై ఐదు రూపాయల డెబ్బై ఐదు పైసలు మాత్రమే) ఎన్‌పిఏ తేదీ: 06-03-2025

రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు(ల)కు కట్టుబడి ఉండాలని మరియు ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోపు చెల్లింపు పరిపూర్ణమయ్యే తేదీ వరకు వర్తించే వడ్డీ, అదనపు వడ్డీ, బౌన్స్ ఛార్జీలు, ఖర్చు మరియు దానితో పాటు పైన పేర్కొన్న డిమాండ్ మొత్తాన్ని చెల్లించాలని దీని ద్వారా సూచించడమైనది. ఫెడ్‌ఫినా హామీ ఉన్న రుణదాత అని మరియు రుణగ్రహీతలు (లు) పొందిన రుణ సదుపాయం స్థిరాస్తి/ఆస్తులు రుణగ్రహీత(లు) తనఖాగా ఉంచిన హామీగా పెట్టిన ఆస్తి(లు)పై హామీ ఉన్న రుణం అని రుణగ్రహీత(లు) గమనించవచ్చు. రుణగ్రహీత(లు) నిర్ణీత గడువులోగా తమ బకాయిలను పూర్తి స్థాయిలో విడుదల చేయడంలో విఫలమైతే, సర్ఫేశీ చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం హామీగా పెట్టిన ఆస్తులను స్వాధీనం చేసుకునేందుకు అన్ని హక్కులను వినియోగించుకోవడానికి ఫెడ్‌ఫినా కలిగి ఉంటుంది. విక్రయం ద్వారా లేదా చట్టం మరియు నిబంధనల ప్రకారం అందుబాటులో ఉన్న ఏదైనా ఇతర పరిష్కారాన్ని అమలు చేయడం ద్వారా బదిలీ చేయడానికి మరియు చెల్లింపును గ్రహించడానికి పరిమితం కాదు. ఫెడ్‌ఫినా అమ్మకం లేదా బదిలీ హక్కును అమలు చేయడానికి ముందు సురక్షిత ఆస్తులు(ల)ను అటాచ్ చేయడానికి మరియు/లేదా సీల్ చేయడానికి కూడా అధికారం కలిగి ఉంది. సెక్యూర్డ్ ఆస్తుల(ల) విక్రయం తర్వాత, ఫెడ్‌ఫినాకు చెల్లించాల్సిన బకాయిలను కవర్ చేయడానికి తనఖా పెట్టబడిన ఆస్తుల విలువ సరిపోకపోతే, బ్యాలెన్స్ బకాయిలను తిరిగి పొందేందుకు ప్రత్యేక చట్టపరమైన చర్యలను ప్రారంభించే హక్కు కూడా ఫెడ్‌ఫినాకు ఉంది. ఈ పరిహారం ఫెడ్‌ఫినాకు ఏ ఇతర చట్టం కింద అందుబాటులో ఉన్న అన్ని ఇతర నివారణలకు అదనంగా మరియు స్వతంత్రంగా ఉంటుంది. అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, సురక్షితమైన ఆస్తులను విడిపించుకోవడానికి చట్టంలోని సెక్షన్ 13(8) నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీత(ల)ను కోరడమైనది. మరియు చట్టంలోని సెక్షన్ 13(13)కి, రుణగ్రహీత(లు) ఫెడ్‌ఫినా యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, హామీగా పెట్టిన ఆస్తి(లు)ని పరిష్కరించడం లేదా వాటితో వ్యవహరించడం లేదా అమ్మకం, లీజు లేదా ఇతరత్రా (సాధారణ వ్యాపారంలో కాకుండా) ఇతరత్రా ఏదైనా పద్ధతుల ద్వారా హామీగా పెట్టిన ఆస్తి(ల)ని బదిలీ చేయడం నుండి నిరోధించబడింది / నిషేధించడమైనది. మరియు పైన పేర్కొన్న వాటిని పాటించకపోవడం, పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 29 ప్రకారం శిక్షార్హమైన నేరం. డిమాండ్ నోటీసు కాపీ కింద సంతకం చేసిన వారి వద్ద అందుబాటులో ఉంటుంది మరియు రుణగ్రహీత(లు) వారు కోరుకున్నట్లయితే, సాధారణ కార్యాలయ పని వేళల్లో ఏదైనా పని దినాన దిగువ సంతకం చేసిన వారి నుండి దానిని పొందవచ్చును.

ప్రదేశము: తూర్పుగోదావరి
తేదీ : 10/04/2025

సం/- అధీకృత అధికారి,
ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

ప్రతి గర్భిణీ తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలి

విశాలాంధ్ర - పాలకోడేరు : గర్భం దాల్చిన ప్రతి స్త్రీ తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించుకోవలసి ఉంటుందని పాలకోడేరు మండల ప్రాథమిక వైద్యాధి కారి సిహెచ్. వి.రంగం నాయుడు అన్నారు. ప్రతి నెల తొమ్మిదవ తేదీన నిర్వహించే ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష అభియాన్ కార్యక్రమంలో

భాగంగా సుమారు 60 మంది గర్భిణీలను పరీక్షించి రక్త పరీక్షలు చేయించి, మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భం దాల్చిన వెంటనే సంబంధిత అంగన్వాడి కేంద్రంలో పేరు నమోదు చేయించుకోవాలన్నారు. ఆ గ్రామంలో ఉన్న ఏఎన్ఎంకు తెలియజేయాలని పేర్కొన్నారు. తగిన వ్యాయామం కూడా చేస్తే సాధారణ ప్రసవం అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు డాక్టర్ స్వర్ణ నిరంజని, సిహెచ్ ఓ సత్యనారాయణ, హెల్త్ సూపర్వైజర్లు, హెచ్ వీలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

దాతల సహాయం అభినందనీయం

విశాలాంధ్ర - కలిదిండి: సహృదయంతో దాతలు అందిస్తున్న సహాయం అభినందనీయమని ఎస్ఐ వి.వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం మండలంలోని కోరుకొల్లు గ్రామానికి చెందిన వలవల కృష్ణమూర్తి, నాగమణి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు వలవల రాజా, రమేష్ స్థానిక పోలీస్ స్టేషన్‌కు దాహార్తిని తీర్చేందుకు మంచినీరు ప్యూరిఫై వాటర్ ఫిల్టర్ ను

అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వేసవి దృశ్య పోలీస్ స్టేషన్ తమ వంతు సహకారం అందించాలని ఉద్దేశంతో రాజా, రమేష్ వాటర్ ఫిల్టర్ అందజేసినట్లు తెలిపారు. వారికి కృతజ్ఞతలు తెలిపారు. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కుటీర పరిశ్రమలతో మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి

విశాలాంధ్ర - బుట్టాయిగూడెం: కుటీర పరిశ్రమలతో మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలని కోట రామచంద్రపురం ఐటిడిఎ పిఓ కె.రాములు నాయక్ అన్నారు. మండలంలోని మంగయ్యపాలెంలో మహిళలచే నిర్వహింపబడుతున్న విస్తరాకుల పరిశ్రమను బుధవారం ఐటీడీఏ పీవో రాముల నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ మహిళల స్వయం

ఉపాధితో ముందడుగు వేయాలని అన్నారు. మహిళల స్వయం ఉపాధి కోసం వివిధ రంగాలలో శిక్షణ కార్యక్రమాలను నిర్వహించేందుకు ఐటిడిఏతో సహా పలు సంస్థలు సహకరిస్తాయని చెప్పారు. ఈ శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని మహిళలు తమకు పొందాలని సూచించారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : అకాల వర్షాలు కురుస్తున్న కారణంగా రైతులంతా అప్రమత్తంగా ఉండి తమ పంటలను కాపాడుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి చెన్నకేశవులు తెలిపారు. గత మూడు రోజుల నుంచి మధ్యాహ్నం నాలుగు గంటలు దాటిన తర్వాత ప్రకృతిలో మార్పు వచ్చి , అకాల వర్షాలు కురవడం వలన మండలంలో పలు గ్రామాలలో చేతికి

వచ్చిన మొక్కజొన్న పంటలు నేలకొరుగుతున్నాయి. వ్యవసాయ శాఖ అధికారులు వారి సిబ్బందితో కలిసి, పంటలను పర్యవేక్షించడం జరిగిందని, 150 ఎకరాల వరకు మొక్కజొన్న పంట నేలకొరిగిందని చెన్నకేశవులు తెలిపారు. మొక్కలను నిలబెట్టి కట్టలుగా కట్టుకోవాలని రైతులకు పలు సూచనలను ఇచ్చారు. ప్రాథమిక అంచనాలు వేసి ఉన్నత అధికారులకు తెలియ చేస్తామని ఆయన పేర్కొన్నారు.

అణగారిన వర్గాల అభ్యున్నతికి సీఆర్ కృషి ఎనలేనిది

విశాలాంధ్ర -భీమవరం: భూమికోసం, భుక్తి కోసం అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు పరితపించిన సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి చంద్ర రాజేశ్వర రావు ఆశయాలను, పోరాటాలను నేటి కమ్యూనిస్టులు ఆదర్శంగా తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు, ఎం.సీతారాం ప్రసాద్ అన్నారు. చంద్ర రాజేశ్వరరావు 31వ వర్ధంతి కార్యక్రమం సిపిఐ జిల్లా కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్ర రాజేశ్వరరావు చిత్రపటానికి నాయకులు పూలమాలవేసి నివాళులర్పించి మాట్లా డుతూ చల్లపల్లి జమిందార్‌కు వ్యతిరే కంగా భూపోరాటం చేసి వందలాది ఎకరాలు పేదలకు పంచిన మహోన్నత వ్యక్తని కొనియా డారు. రాజ్యాంగ పరిరక్షణకు, దేశ సమైక్యత, సమగ్రతల కాపాడటం కోసం రాజేశ్వరరావు పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని మతో న్మాదులకు వ్యతిరేకంగా పోరాడాలని నాయకులు కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు మల్లుల శ్రీనివాస రావు, తిరుమాని కామేశ్వరరావు, ప్రజానాట్య మండలి కళాకారులు ఛాన్ భాష తదితరులు పాల్గొన్నారు.

చింతలపూడి: భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అగ్ర నాయకులు కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని భూమిలేని నిరుపేదలకు భూమి దక్కేంతవరకు పోరాడాలని

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల గురవయ్య అన్నారు. చంద్ర రాజేశ్వరరావు 31వ వర్ధంతి సందర్భంగా సిపిఐ ఆఫీసు నందు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కంచర్ల గురవయ్య మాట్లాడుతూ చంద్ర రాజేశ్వరరావు చిన్నతనం నుంచి విద్యార్థి ఉద్యమాలవైపు ఆకర్షితులై బెనారస్ విశ్వవిద్యాలయంలో విద్యనభ్యసించారని ఆయన అన్నారు. విశాఖ పట్టణంలో చదువుతూ ఆనాడే మతోన్మాద శక్తుల ఆగడాలను పసికట్టి మతోన్మాదులకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తిఅన్నారు. విజయవాడ నగరంలో రౌడీమూకల అల్లర్లను అరికట్టడానికి విజయవాడ నగరంలో ఉన్న యువకులను సేకరించి వారికి జన సేవాదళ్ ద్వారా శిక్షణ ఇచ్చి రౌడీ లను విజయవాడ నగరం నుంచి తరిమికొట్టిన వ్యక్తి చంద్ర రాజేశ్వరరావు అన్నారు. అడవి బంజరులు పై హక్కు కావాలని వాటిని పేదవాడికి పంచాలని ఆనాటి పశ్చిమ గోదావరి జిల్లా ఫారెస్ట్ ఆఫీసును ముట్టడించి అక్కడే 48 గంటలు దీక్ష వల్ల ఈనాడు ఏర్పడిన వి ఎస్ ఎస్ లు రాజేశ్వరరావు పోరాట ఫలితమే అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి తోర్లపాటి బాబు, సహాయ కార్యదర్శి దొంతా కృష్ణ, మండల కమిటీ సభ్యులు ఎస్కే కాలేశా, కౌన్సిల్ సభ్యులు తాడిగడప మాణిక్యాలరావు, చేపల్లి శ్రీనివాసరావు, ఎస్.కె మస్తాన్, ఎస్కే లాల్ బి, జిల్లా కోకన్వీనర్ తోర్లపాటి రాజు, రామకృష్ణ, మొగల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కామవరపుకోట: భూమికోసం భుక్తి కోసం పేదరిక విముక్తి కోసం, పోరాటాలు చేస్తూ

సుదీర్ఘకాలం సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా సేవలందించిన చంద్ర రాజేశ్వరరావు ఆశయాలను సీపీఐ శ్రేణులు ఆదర్శంగా తీసుకొని ప్రజా ఉద్యమాలలో భాగస్వాములు కావాలని మండల కార్యదర్శి టీవీఎస్ రాజు పిలుపునిచ్చారు. కామవరపుకోట మండల సమితి ఆధ్వర్యంలో సి ఆర్ 31 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. సీపీఐ సీనియర్ సభ్యుడు నల్లమోతుల అప్పన్న అధ్యక్షతన జరిగిన సిఆర్ వర్ధంతి సభలో టీవీఎస్ రాజు మాట్లాడుతూ సంపన్న వర్గాలకు చెందిన కుటుంబంలో జన్మించిన చంద్ర రాజేశ్వరరావు తన ఆస్తులను, త్యాగం చేసి యావత్ జీవితాన్ని ప్రజా ఉద్యమానికి అంకితం చేశారని నివాళులర్పించారు. ముందుగా పార్టీ శ్రేణులతో కలిసి టీవీఎస్ రాజు సి ఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. సభలో సిపిఐ శ్రేణులు బాలిన రమణారావు, పరస శ్రీను, నల్లమోతుల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం: భారత కమ్యూనిస్టు పార్టీకి,దేశానికి సమాజానికి పేదల అభ్యున్నతికి నిస్వార్థ సేవలను అందించిన మహనీయుడు చంద్ర రాజేశ్వరరావు అని సిపిఐ మండల కార్యదర్శి జంపన వెంకటరమణ రాజు కొనియాడారు. చంద్ర రాజేశ్వరరావు 31వ వర్ధంతిని స్థానిక సిపిఐ

కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తొలుత చంద్ర రాజేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమణరాజు మాట్లాడుతూ భారత జాతీయ ఉద్యమంలోనూ,స్వాతంత్ర ఉద్యమంలోనూ,భారత కమ్యూనిస్ట్ పార్టీ నిర్మాణం లోను ప్రముఖ పాత్ర వహించిన మహాయోధులు రాజేశ్వరరావు అని అన్నారు. బ్యాంకుల జాతీయకరణకు ,రైతు, కూలీల సమస్యలపై దేశ వ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహించడంలో చాలా దూరదృష్టితో ఆలోచించి సంఘాలు నిర్మించేవారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు అయితా సురేష్, గొలిమే బాలయేసు,లొట్టి వెంకటేశ్వరరావు,తాళ్లూరి నాగరాజు,, బత్తిన పెద్ద అప్పలరాజు, చిల్లంత రాజుల శ్రీను,జగన్నాథ కృష్ణ,కొప్పిశెట్టి నూకరాజు,కట్టా సీనయ్య, జగన్నాథ హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

అన్నదాత సుఖీభవ అమలు చేస్తాం

- దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

విశాలాంధ్ర- దెందులూరు: కూటమి ప్రభుత్వం అంటేనే రైతుల ప్రభుత్వం అని, జూన్ లో వచ్చే తొలకరి నాటికి అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు ప్రభుత్వ పెట్టుబడి సాయంగా రూ.20వేలను అందించనున్నట్టు దెందులూరు ఎమ్మెల్యే

చింతమనేని ప్రభాకర్ తెలిపారు. పోతునూరు, కొవ్వలి గ్రామాల్లో జరిగిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో జిల్లా జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డితో కలిసి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబ్సిడీ ద్వారా రైతులకు మంజూరైన పవర్ టిల్లర్లను జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి తో కలిసి రైతులకు అందించారు. అనంతరం పోతునూరు, కొవ్వలి గ్రామాల్లో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు, పలువురు టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది, స్థానిక సచివాలయాల సిబ్బంది, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తణుకు పురపాలక సంఘ కార్యాలయము

ఆర్.ఓ.సి.నెం.4037/2024-ఎ1 తేది : 8-4-2025

టెండర్ కం - బహిరంగ వేలం నోటీసు (రెండవ పిలుపు)

తణుకు పురపాలక సంఘమునకు చెందిన శ్రీ మహాత్మా జ్యోతిరావ్ గోవిందరావ్ పూలే సామాజిక భవనము నెలకు **రూ.27,000/-** నెలసరి అద్దె విలువ పై **3 సంవత్సరముల** కాలమునకు లీజుకిచ్చుటకు గాను **ది.16-04-2025వ తేది ఉదయం గం. 11.00 ని.లకు** పురపాలక సంఘ కార్యాలయములో కమిషనర్ వారిచే గాని, వారి అనుమతి పొందిన ఇతర అధికారిచే గాని టెండరు కం-బహిరంగ వేలం నిర్వహించబడును.

వ. నెం.	భవనముల లీజుకు	ప్రతిపాదించిన నెల ఒక్కింటికి అద్దె రూ.	డిపాజిట్ రూ.	సాల్వన్సీ రూ.	టెండరు షెడ్యూలు రూ.
1.	శ్రీ మహాత్మా జ్యోతిరావ్ గోవిందరావ్‌పూలే సామాజిక భవనము	27,000/-	1,00,000/-	2,00,000/-	200/-

పై భవనము లీజుకు టెండరు
షెడ్యూలు కొనుగోలు ఆఖరి తేది: **11-04-2025**
టెండరు షెడ్యూలు జారీ చేయు తేది: **15-04-2025**
టెండరు దాఖలు చేయు ఆఖరు తేది: **15-04-2025 సాయంత్రం గం.4.00 ల వరకు.**

టెండరు కం బహిరంగ వేలం లో పాల్గొను వారు టెండరు రేటు నెలసరి అద్దె విలువలతో టెండరు రేటు దాఖలు చేయవలెను. టెండరు షెడ్యూలుతో పాటు డిపాజిట్టు (డి.డి.ద్వారా) మరియు సాల్వేన్సీ దాఖలు చేయవలెను.

బహిరంగ వేలం అనంతరము టెండరుదారులు మరియు పాట దారుల సమక్షములో బహిరంగ వేలం అనంతరము టెండర్లు తెరువబడును. బహిరంగ వేలము లేక టెండర్లు లో దాఖలైన హెచ్చు పాటదారుల అద్దె విలువలు ఖరారు చేయు విషయములో కౌన్సిలు వారి నిర్ణయము కొరకు ఉంచబడును.

ఏ కారణము చూపకనే టెండరు కం బహిరంగ వేలమును వాయిదా వేయుట లేక రద్దు పరచు హక్కు కమీషనరు లేక కౌన్సిలు వారు పూర్తి అధికారం కలిగియున్నారు. ఇతర విషయములు వివరములు కార్యాలయ పని వేళలో రెవిన్యూ విభాగములో తెలుసుకొనగును.

సం/- కమీషనర్,
తణుకు పురపాలక సంఘం

హలో యువత.. చలో తిరుపతి

విశాలాంధ్ర -రాజమహేంద్రవరం రూరల్ : దేశంలో నిరుద్యోగ యువత ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా యువజన హక్కుల కోసం పోరాటం చేయాలని మే15న తిరుపతిలో జరిగే బహిరంగ సభకు యువత వేలాదిగా తరలిరావాలని అఖిల భారత యువజన సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి పి.త్రిమూర్తులు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ఆనంద్‌నగర్ పార్క్‌లో ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలు పోస్టర్‌ను కె శ్రీనువాస్, పి త్రిమూర్తులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత దేశ అభివృద్ధికి విద్యా, వైద్య, ఉపాధి, అవకాశాల కోసం పోరాటం చేయాలని అందుకు ఏఐవైఎఫ్ జాతీయ మహాసభలు వేదిక కాబోతున్నాయని వారు తెలిపారు. పాలకుల విధానాలు వలన నిరుద్యోగ సమస్య పెరిగి యువత ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. లక్షలాదిగా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని వాటిని భర్తీ చేయడం లేదని వారు ఆవేదన వ్యక్తంచేశారు. మే మొదటి వారంలో ఏఐఎస్ఎఫ్- ఏఐవైఎఫ్ సెమినార్ నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లానాయకులు పి.లావణ్య, కే. సాయి, ఎం.గీతా మధు, అవినాష్, రాజ తదితరులు పాల్గొన్నారు.

స్వామికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి శ్రీ కోదండరామ స్వామి ఊరేగింపు నిర్వహించారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు అమ్మవారికి కుంకుమ పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామివారి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేక వాహన పైనుంచి ఊరేగింపు నిర్వహించారు. ప్రతి వీధిలో స్వామివారికి అడుగడుగునా బాణసంచా పేర్చుతూ ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి కోదండ రామస్వామి ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఊరేగింపు సందర్భంగా స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

పేలుడిపై అధికారుల పరిశీలన

విశాలాంధ్ర - కాకినాడ : రామచంద్రపురం మార్కెట్ సెంటర్‌లో గత రాత్రి జరిగిన బాణాసంచ పేలుడు ప్రాంతాన్ని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం పరిశీలించారు. మంగళవారం రాత్రి శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం సందర్భంగా పెద్ద ఎత్తున బాణాసంచా పేలుడు వలన పరిసర ప్రాంతాలన్నీ దెబ్బతిన్నాయి. ఈ ఘటనలో కొంతమంది గాయపడగా, వ్యాపార సంస్థలు, సినిమా థియేటర్లు ఉండటంతో ఆ భారీ శబ్దానికి పలు వస్తువులు, ఇళ్లకు ఏర్పాటు చేసుకున్న గ్లాసు, బస్సుల అద్దాలు వంటివి పగిలిపోయాయి. ఈ ప్రమాదంలో కొందరికి గాయాలు మినహా ఎలాంటి ప్రాణా నష్టం జరగకపోవడం అదృష్టమని వాసంశెట్టి సత్యం అన్నారు. అదేవిధంగా బాణాసంచ పేలుడు వివరాలను మంత్రి సుభాష్‌కి తెలియజేస్తామని ఈ సందర్భంగా సత్యం వెల్లడించారు. ఈ సంఘటన స్థలాన్ని మున్సిపల్ కమిషనర్ నాయుడు, జనసేన ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, కూటమి నాయకులు, పోలీస్, ఫైర్, రెవెన్యూ ఇతర శాఖల అధికారులు స్థలాన్ని పరిశీలించారు.

నియోజకవర్గ అభివృద్ధే అజెండా : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రాజానగరం : రాజానగరం నియోజకవర్గ అభివృద్దే అజెండాగా చేసుకుని ఎన్డీఏ నేతలతో కలసి నిరంతరం కృషి చేస్తున్నామని నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామ కృష్ణ అన్నారు. మండలంలోని తోకాడ, శ్రీరామాపురం గ్రామాల మీదుగా రూ. 6.60 లక్షల వ్యయంతో నూతనంగా వేయనున్న సీసీ రోడ్లు నిర్మాణానికి రుడా ఛైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి,టీడీపీ యువ నేత పెందుర్తి అభిరామ్‌తో కలిసి బుదవారం ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ శంకుస్థాపన చేశారు. ఆయా గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే బత్తుల మాట్లాడుతూ నియోజకవర్గంలో భూమి పుట్టినప్పటి నుంచి నేటి వరకు పలురోడ్లు నిర్మాణానికి నోచుకోలేదని విమర్శించారు. ఎన్డీఏ కూటమిపై నున్న నమ్మకంతో నియోజకవర్గ ప్రజలు తమకు భారీ మెజార్టీ కట్టబెట్టారన్నారు. ఎన్నికల సమయంలో తనతో పాటు ప్రస్తుత రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, ముఖ్యమంత్రి టూర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, యువనేత పెందుర్తి అభిరామ్ ప్రత్యక్ష పరోక్షంగా నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకు వెళ్తున్నామని చెప్పారు. రాజానగరం మండలంలో రూ.6.60 కోట్లు, కోరుకొండ మండలంలో రూ.5 కోట్లు, సీతానగరం మండలంలో రూ.16.50 కోట్ల నిధులతో రహదార్లు నిర్మాణం చేపట్టామన్నారు. సీతానగరం నుండి ఏటిగట్టు నిర్మాణానానికి ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామని,అలాగే రోడ్డుకి ఒక పక్క ఎటువంటి ప్రమాదాలు సంభవించ కుండా డివైడర్ ఏర్పాటు

చేస్తున్నట్లు చెప్పారు. ఈ ఏడాది చివరినాటికి నియోజకవర్గంలో అన్ని రోడ్లు పూర్తి చేస్తామన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని నియోజకవర్గంలో తాగు నీటి సమస్య రాకుండా 9 కోట్ల వ్యయంతో నిర్మించిన మంచినీటి ట్యాంక్ నిర్మాణం చివరి దశలో ఉందని,వాటిని మరో వారం రోజుల్లో ప్రారంభిస్తామన్నారు. అదేవిధంగా వివిధ పనులపై దృష్టిసారించినట్లు తెలిపారు. రుడా ఛైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి మాట్లాడుతూ తమది మాటలు ప్రభుత్వం కాదని,చేతల ప్రభుత్వం అని అన్నారు. రూ.26.60 కోట్లతో గ్రామాలు రోడ్డు చేపట్టడం,ఎమ్మెల్యే బత్తుల నేతృత్వంలో పుంత రోడ్లు సైతం రహదారులగా మారునున్నయని చెప్పారు. అనంతరం సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువనేత పెందుర్తి అభిరామ్, ఎంపిడివో జె.ఏ.ఝాన్సీ రాణి, తహశీల్దార్ జి.అనంత లక్ష్మీ సత్యవతి దేవి,పంచాయితీ రాజ్ ఏఈ సంపత్ కుమార్, ఆయా గ్రామ పంచాయతీ సెక్రటరీలు,టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంగిశెట్టి చంటిబాబు, తెలుగు యువత జిల్లా అధ్యక్షులు కందుల బాబు రాయుడు,బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వంక మల్లిఖార్జున స్వామి (మల్లిబాబు),జనసేన పార్టీ నగర అధ్యక్షులు యర్నాగుల శ్రీనివాస్, నా సేన కోసం నా వంతు కమిటీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

గ్రాసిమ్ ఇండస్ట్రీతో అంటకాగింది మీరు కాదా? : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - అనపర్తి : గత ఐదేళ్ల నుంచి గ్రాసిమ్ ఇండస్ట్రీ వాళ్లతో అంటకాగింది మీరు కాదా సూర్యనారాయణ రెడ్డి అంటూ మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణ రెడ్డిని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రశ్నించారు. బుధవారం రామవరంలో మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో మీకు ఖర్చు పెట్టింది, రాజమహేంద్రవరంలో మీ యూరాలజీ సెంటర్ నిర్మించింది గ్రాసిం సంస్థ కాదా అని ఎమ్మెల్యే నల్లమిల్లి దుయ్యబట్టారు. బిక్కవోలు ఎంపీపీ ఎన్నికపై మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణ రెడ్డి పదేపదే మాట్లాడటంలో అర్థం ఉందని రాష్ట్రంలో 52 చోట్ల ఎన్నిక జరిగితే వైసిపి మెజార్టీ స్థానం తిరిగి నిలబెట్టుకుందని బిక్కవోలు మాత్రం 20/20 ఎంపీటీసీలు ఉండి ఎంపీపీ చేజార్చుకున్నారని దీనికి అహంకారమే కారణమని ఎమ్మెల్యే నల్లమిల్లి విమర్శించారు. కైకవోలు గంజాయి కేసు గురించి తప్పుడు ప్రచారం చేశారని అక్కడ దొరికిన వ్యక్తి నా అనుచరుడు అయితే నేను కాపాడే ప్రయత్నం చేసే వాడినని ఆ కేసులో వైసీపీ కార్యకర్తలుఉన్నారని కనీస జ్ఞానంతో ఆలోచించాలి కదా అంటూ ఎమ్మెల్యే నల్లమిల్లి ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రాసిమ్



ఇండస్ట్రీలో కాంట్రాక్టులు చేసేది మీ అనుయాయులు కాదా అని మాజీ ఎమ్మెల్యే సత్తిని ఎమ్మెల్యే నల్లమిల్లి ప్రశ్నించారు. చుట్టుపక్కల ఉన్న ప్రైవేట్ వైద్యులందరూ బలభద్రపురంలో క్యాన్సర్ ఉందని చెపుతుంటే మీరు లేదని ఎలా చెప్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరోగ్య ముఖ్యమా ఆస్తులు ముఖ్యమైన ఒక డాక్టర్ గా మీరు ఏ విధమైన సందేశం ఇస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. మీరు మెడికల్ నేను నాన్ మెడికల్ ఇద్దరూ చర్చలో కూర్చున్న మీకు సపోర్ట్ కావాలంటే మరో నలుగురు డాక్టర్లను సహాయం తెచ్చుకోండి నేనొక్కడినే చర్చకు వస్తా అంటూ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డికి సవాల్ విసిరారు.ఈ సమావేశంలో మండల టిడిపి అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), సర్పంచ్ గొల్లు హేమ తులసి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా దర్బార్‌కు విశేష స్పందన

విశాలాంధ్ర - కాకినాడ : తెలుగుదేశం పార్టీ (టీడీపీ) పార్టీ ఆదేశానుసారం ప్రతి బుధవారం నిర్వహించే గ్రీవెన్స్ డేలో భాగంగా, బుధవారం కాకినాడ జిల్లా టీడీపీ కార్యాలయంలో వైభవంగా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ అధ్యక్షత వహించగా, రాజ్యసభ సభ్యులు సాన సతీష్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుండి పలువురు ప్రముఖ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్సీ పేరబత్తుల రాజశేఖర్, ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, నిమ్మకాయల చిన రాజప్ప, పీఠాపురం టీడీపీ ఇంచార్జ్ ఎస్‌వీఎస్ఎన్ వర్మ, కాకినాడ రూరల్ కోఆర్డినేటర్లు పిల్లి సత్యనారాయణ, అనంత లక్ష్మి, కటకంసెట్టి ప్రభాకర్, మాజీ జెడ్పీ ప్రతిపక్ష నేత తోట నవీన్, సెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ కుడుపుడి సత్తిబాబు, టీడీపీ యువ నాయకులు మోహన్ వర్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస బాబా, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాసు అలాగే నియోజకవర్గ మండల మరియు గ్రామా స్థాయి నుండి అనేక కీలక నేతలు హాజరయ్యారు.జిల్లా నలుమూలల

నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని తమ సమస్యలు వినిపించారు. ఈ కార్యక్రమం ద్వారా టీడీపీ పార్టీ ప్రజల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించాలన్న సంకల్పం, గ్రాస్‌రూట్ స్థాయిలో నాయకత్వం బలపర్చాలని తీర్మానించారు. కార్యక్రమం అనంతరం రాజ్యసభ ఎంపీ సానా సతీష్, జిల్లా ప్రెసిడెంట్ జ్యోతుల నవీన్, కాకినాడ రూరల్, పిఠాపురం నియోజకవర్గ నేతలతో సమీక్ష నిర్వహించారు. జనసేన పార్టీతో సమన్వయం, టీడీపీ క్యాడర్ తాలూకా సమస్యలు చర్చించారు. తొందర్లోనే పార్టీతో మాట్లాడి అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీ పార్టీ క్యాడర్‌కి తెలియచేసారు.

జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - కొవ్వూరు : మే నెల 10న జరగబోయే జాతీయ లోక్ అదాలత్‌ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని 9వ అదనపు జిల్లా జడ్జి ఎం అనురాధ అన్నారు. బుధవారం స్థానిక కొవ్వూరు పట్టణంలోని కోర్ట్ హాల్ నందు ఇన్సూరెన్స్ న్యాయవాదులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జ్ ఎం అనురాధ మాట్లాడుతూ లోక్ అదాలత్‌లో కేసులను రాజీ చేసుకోవడం వల్ల సమయం, డబ్బు ఆదా అవుతా యని తెలిపారు. ఎక్కువ కేసులను రాజీ చేసుకో వాలని న్యాయవాదులకు సూచించారు. ఈ సమావేశంలో ఇన్సూరెన్స్ న్యాయవాదులు పాల్గొన్నారు.

మొక్కజొన్న, మామిడి తోటలకు అపార నష్టం

విశాలాంధ్ర - గోపాలపురం : గత రెండు రోజులుగా వీస్తున్న ఈదురు గాలులకు మండల పరిధిలో పలు గ్రామాలలో మొక్కజొన్న మామిడి జీడి మామిడి తోటలకు అపార నష్టం సంభవించినట్లు మండల వ్యవసాయ అధికారి బి రాజారావు తెలిపారు. పాత్రికేయులతో మాట్లాడుతూ మంగళవారం రాత్రి వచ్చిన ఈదురు గాలులతో కూడిన వర్షానికి కొవ్వూరు పాడు 20 ఎకరాలు, బీమోలు 200 ఎకరాలు, సగ్గొండ 2 ఎకరాలు, జగన్నాథపురం 11 ఎకరాలు, సంజీవ పురం 15 ఎకరాలు గంగవరం 14 ఎకరాలు కలిపి మొత్తం 262 ఎకరాలలో మొక్కజొన్న పైరు నేలకూరినట్లు తెలిపారు.గత రెండు రోజులుగా వీస్తున్నటువంటి ఈదురుగాలులకు పడినట్లుగా మండల వ్యవసాయ అధికారి తెలిపారు ప్రస్తుతం మొక్కజొన్న గోపాలపురం మండలంలో 5000 ఎకరాల్లో సాగులో ఉన్నట్లు అయితే గింజ గట్టి పడే దశలో ఉన్నటువంటి ఈ తరుణంలో ఈ విధంగా పంట నేల వాడడం వల్ల రైతులకు దిగుబడి నష్టం కలిగే అవకాశం ఉంటుందని తెలిపారు ప్రాథమిక అంచనా వేసి ఉన్నతాధికారులకు నివేదిక సమ ర్పించినట్లుగా వారి నుండి తగు ఆదేశాలు వచ్చిన పిమ్మట ప్రతి రైతు పొలం తిరిగి నష్ట శాతాన్ని అంచనా వేయడం జరుగుతుందని తెలిపారు. అయితే వాదాలకుంట, గోపవరం దొండపూడి వంటి పలు గ్రామాలలో మామిడి తోటల కాయలు నేల రాలాయి, పూత పిందె మీద ఉన్న జీడి మామిడి తోటలు సైతం తమకు నష్టం కలిగించే రీతిలో ఈ గాలుల ప్రభావం ఉందని తోటలు కొనుగోలు చేసిన కవులు రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రత్యేక అవసరాల పిల్లలకు వీల్ చైర్స్ పంపిణీ

విశాలాంధ్ర - కరప : చంద్రన్న సమావేశ మందిరం నందు సమగ్ర శిక్ష కాకినాడ జిల్లా వారి ఆధ్వర్యంలో కరప, కాకినాడ రూరల్ మండలాలకు సంబంధించి 19 మంది ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు అలెన్కో సంస్థ వారి వీల్ చైర్లు, రోలేటర్స్, చెవి మిషన్లలను కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంతం నానాజీ కార్యక్రమంలో పాల్గొని పరికరాలు అందజేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీలక్ష్మి సత్తిబాబు, ఎంపీడీవో ఎం అనుపమ, మండల విద్యాశాఖ అధికారులు కేబి కృష్ణవేణి, పి సత్యనారాయణ, కాకినాడ రూరల్ ఎంఈఓ 2 ఏసుదాసు, తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాకినాడ రూరల్ ఐఆర్టీలు వైవి లక్ష్మి, సిహెచ్ వీర గణేష్, కరప మండల ఐఆర్టీలు స్వాతి, మల్లీశ్వరి పాల్గొనడం జరిగింది.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి

విశాలాంధ్ర - ఆలమూరు : బీజేపీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు అడప సత్యనారాయణ అన్నారు. బుధవారం మండలంలోని జొన్నాడ గ్రామంలో స్థానిక బిసి కళ్యాణ మండపంలో అసెంబ్లీ కన్వీనర్ అయినవిల్లి సత్తిబాబు గౌడ్ అధ్యక్షతన కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలో కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలి, పార్టీ బలోపేతం దిశగా సభ్యత్వాలను ముమ్మరం చేయాలన్నారు. సమావేశంలో జిల్లా ఇన్చార్జ్ పొట్లూరు రామ్మోహన్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే ఐవీజే వేమ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, గుంటూరు జిల్లా ఇన్చార్జి రామకృష్ణారెడ్డి, సలాది వీరబాబు, రాష్ట్ర కౌన్సిలర్ నెంబర్ సిస్టర్ కుటుంబరావు, మండల అధ్యక్షుడు సుంకర శ్రీరాములు, కొత్తపేట అధ్యక్షులు సంపత్ కనకేశ్వరరావు, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొత్త వ్యవస్థకు శ్రీకారం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - జగ్గంపేట : పార్టీలో కుటుంబ సాధికార సారథుల పేరిట కొత్త వ్యవస్థకు శ్రీకారం చుడుతున్నామని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వెల్లడించారు. నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో బుధవారం గోకవరం మండల కుటుంబ సాధికార సారథుల నియామకంపై అవగాహన సదస్సు పార్టీ మండల అధ్యక్షులు మంగ రౌతు రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ మాట్లాడుతూ ప్రతి 60 కుటుంబాలకు ఈ సాధికార సారథి ఇన్చార్జులుగా ఒక పురుషుడు, ఒక స్త్రీ మూర్తి వ్యవహరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ బాబు, సూరంపాలెం ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ ఉంగరాల రాము, టిడిపి నాయకులు యిడుదల అర్జున్‌రావు, శివాజీ నాయకులు పాల్గొన్నారు.

రూ.750 కోట్లు బకాయిలు చెల్లించాలి

విశాలాంధ్ర - అమలాపురం : ప్రచార జాతా ఐదో రోజున రామచంద్రాపురం నియోజకవర్గం ఏఐటియుసి రామచంద్రపురం డివిజన్ నాయకులు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కామ్రేడ్ ఉండవల్లి గోపాలరావు ప్రారంభించారు. రూ.750 కోట్లు కూలీ బకాయలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలి. సిపిఐ జిల్లా కార్యదర్శి కె సత్తిబాబు అన్నారు. రామచంద్రాపురంలో సిపిఐ ప్రచారజాతాలో పాల్గొన్న కామ్రేడ్ సత్తిబాబు మాట్లాడుతూ రాష్ట్ర పంచాతీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ తొందరగా కోలుకుని నార్మల్ కావాలని సిపిఐ జిల్లా సమితి కార్యదర్శి కామ్రేడ్ సత్తిబాబు ఆకాంక్షించారు. అదేవిధంగా పవన్ కళ్యాణ్ తనశాఖ పంచాయతీరాజ్ శాఖ పరిధిలో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీ వేతనాల బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. అంతర్జాతీయ రాజకీయాలు పూర్తిగా అధ్యక్షుడు రోనాల్డ్ ట్రంప్ వ్యాపారవేత్త అలెన్ మాస్క్ చుట్టు తిరుగు తున్నాయని, అమెరికా ప్రపంచ దేశాలపై ప్రకటించిన వాణిజ్య యుద్ధం భారతదేశ ఆర్థిక వ్యవస్థపై ప్రభావితం కానున్నదన్నారు. మన ప్రధాన నరేంద్ర మోదీ జీ భారతీయ వలస దారులను బేడీలు వేసి యుద్ధ విమానాల్లో పంపించిన అమానవీయ పద్ధతిపై స్పందించి ఉండాలన్నారు. దేశభివిష్యత్తు అనుగుణంగా మన విదేశాంగ విధానం అనుసరించి ప్రజలపై ఆర్థిక భారాలు మోప వద్దని. ఇప్పటికే ఆయిల్ రేట్లు, వంటగ్యాస్ రేటు పెరిగాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నియోజకవర్గానికి ఒక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మించిస్తామని మీడియాలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేసి చెప్పారు. సంతోషమే కానీ ఈ దేశంలో పాలకులు ప్రజలకు విద్యా, వైద్య ఉచితంగా అందిస్తే మరి

ఏ ఇతర ఉచితాలు అందించనవసరం లేదని. సీపీఐ రామచంద్రాపురం నియోజకవర్గం కార్యదర్శ కామ్రేడ్ పెద్దిరెడ్డి రాము మాట్లాడుతూ రామచంద్రాపురంలో పేద ప్రజలకు సొంత ఇంటి కల సాకారం కొరకు సిపిఐ పార్టీ గత ప్రభుత్వం హయాంలో జగనన్న కాలనీలు సమకూర్చిన సందర్భంలో పల్లెలో 3 సెంట్లు అర్బన్‌లో రెండు సెంట్లు స్థలం ఇవ్వాలని డిమాండ్ చేసింది కానీ జగన్మోహన్‌రెడ్డి పెడచెవిన పెట్టారు. చంద్రబాబు తన ఎన్నికల ప్రచారంలో సిపిఐ ప్రతి పాదననే ఎజెండాగా మార్చుకుని ప్రజలకు హామీ ఇచ్చారు. ఆ మేరకు ఇల్లు స్థలాల కోసం ప్రజలు దరఖాస్తులు పెట్టాలను కొనేవారు 12న రామచంద్రాపురంలో కామ్రేడ్! చెలికాని రామారావు స్మారక భవనం నందు సిపిఐ పార్టీ కార్యకర్తలు ఇంటి స్థలం మంజూరీ కోరుతూ దరఖాస్తు నమోదు చేసేందుకు మన కార్యకర్తలు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం వరకు పేద, మధ్యతరగతి ప్రజల వచ్చి దరఖాస్తులు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో భారతీయ కేతు మద్దూరు యూనియన్ బికెఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కె రామకృష్ణ, ప్రజా నాట్యమండలి రామచంద్రపురం శాఖ కార్యదర్శి మండపల్లి ప్రేమానందం,వి రాంబాబు, వి కృష్ణ మూర్తి, మహమ్మద్ బబ్జి, పి గురుమూర్తి, డి రవి, వి తిరుమలరావు, బి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్ : ఎమ్మెల్యే

విశాలాంధ్ర -కొవ్వూరు : నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం చేయడంలో భాగంగా గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం కొవ్వూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు కొవ్వూరు నియోజకవర్గం ప్రజల సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు నియోజకవర్గంలోని సంబంధిత అధికారులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలు వారి సమస్యల పరిష్కారంలో సంబంధిత అధికార కార్యాలయాల చుట్టూ తిరగకుండా ప్రతి బుధవారం కొవ్వూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు వారి సమస్యలను పరిష్కరించుకునే విధంగా

గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ కార్యక్రమం ద్వారా ప్రజలు వారి సమస్యలను అర్జీ పత్రం ద్వారా తెలియజేయాల న్నారు. ఈ కార్యక్రమంలో ద్విసభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ సూరపనేని చిన్ని, అర్బన్ బ్యాంక్ చైర్మన్ మద్దిపాటి శివరామకృష్ణ, తెలుగుదేశం పార్టీ కొవ్వూరు మండల అధ్యక్షులు వట్టి కూటి వెంకటేశ్వరరావు, ఎంపీపీ కాకర్ల నారాయుడు, జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ టీవీ రామారావు, జన సేన కొవ్వూరు మండల అధ్యక్షులు సుంకర సత్తిబాబు, నాయకులు నాదెండ్ల శ్రీరామ్, బొల్లిన నాగేంద్ర పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలులో ఉద్యోగుల పాత్ర కీలకం

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అమలు చేయడంలో ప్రభుత్వ ఉద్యోగులు నిబద్ధత కలిగిన బాధ్యతల్ని నిర్వహించాలని, ఆయా వర్గాల వారికి అవగాహనా కల్పించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత పేర్కొన్నారు. బుధవారం స్థానిక జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ వారి ఆధ్వర్యంలో వివిధ వర్గాల ప్రజలు మరియు అణగారిన మరియు వెనుకబడిన వారి ప్రయోజనాల కోసం చట్టపరమైన మరియు సామాజిక సాధికారత పథకాలపై సమన్వయ శాఖల అధికారులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గంధం సునీత మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా అమలు చేయవలసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని నిరుపేదలకు అందే విధంగా వారిని చైతన్యవంతం చేయాలన్నారు. నిరుపేదలుగా ఉండకూడదని ఉద్దేశంతో ప్రభుత్వం కొన్ని పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. వెనుకబడిన, షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు,

చిన్నారులు, మహిళలు, దివ్యాంగులు, నిరుపేదలను వంటి 7 క్యాటగిరీలు గా విభజించి ఒక్కొక్క క్యాటగిరీలో అనగా షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు కు చెందిన కులాల వారికి ఐదు రకాల ప్రభుత్వ పథకాలను, దివ్యాంగులకు కొన్ని, మహిళలకు కొన్ని పథకాలను ప్రవేశపెట్టి వాటి యొక్క ప్రయోజనాలను పొందే విధంగా చర్యలు తీసుకోవాలని గంధం సునీత స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రాజమహేంద్రవరం శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ ఏ గాయత్రి దేవి, డీ ఎల్ ఎస్ ఎ కార్యదర్శి ఎన్ శ్రీలక్ష్మి, లీగల్ ఎయిడ్ డిప్యూటీ చీఫ్ పీఎంఆర్ ప్రేమ్ కుమార్, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కె విజయ కుమారి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కె ఎన్ జ్యోతి, ఇతర శాఖల అధికారులు ఎమ్ సుబ్బారావు, పివిడి ప్రసాద్, యు. రాజు , జాబిన , ఆర్ శ్రీను పాల్గొన్నారు.

నిందితులను శిక్షించాలి

విశాలాంధ్ర కొవ్వూరు : మత విద్వేషాలకు తావులేకుండా పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతి వెనుక అసలు నిజాన్ని వెలికితీసి దోషులను చట్టపరంగా శిక్షించాలని క్రైస్తవ సంఘ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం కొవ్వూరు పట్టణంలో క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ జరిగింది. మెరకవీధిలోని అంబేద్కర్ విగ్రహానికి సంఘాల పెద్దలు పూలమాలలు వేసి శాంతి ర్యాలీని ప్రారంభించారు. వాటర్ ట్యాంక్ నుండి ప్రారంభమైనా ర్యాలీ కొవ్వూరు పురవీధులగుండా ఆర్.డి.వో కార్యలయం వరకూ సాగింది. అనంతరం రాణి సుస్మితకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా క్రైస్తవ సంఘాల పెద్దలు మాట్లాడుతూ పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతిపై ప్రజలలో పలు అనుమానాలు వ్యక్తమౌతున్నాయని అన్నారు. నిజ నిజాలను వెలికి తీసి, ప్రవీణ్ మృతికి కారణమైనవారిని చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని మూడు మండలాల నుంచి పెద్ద సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో తాళ్లూరుకి ఏ గ్రేడ్

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం తాళ్లూరు గ్రామం అభివృద్ధిలో ఏ గ్రేడ్ సాధించినట్లు ఎంపీడీవో నాతి బుజ్జి తెలిపారు. తాళ్లూరు గ్రామ సర్పంచ్ శీలామంతుల వీరబాబు అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శి షకీలా ఆధ్వర్యంలో తాళ్లూరు గ్రామం అన్ని విధాల అభివృద్ధి చెంది గ్రామ పురోగతి సాధించింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో రాష్ట్రంలో కేవలం నాలుగు పంచాయతీలు మాత్రమే ఏ గ్రేడు సాధించగా, వాటిలో గండేపల్లి మండలం తాళ్లూరు కూడా ఉంది. అని ఆమె అన్నారు. సర్పంచ్‌కు, పంచాయతీ కార్య దర్శికు ఎంపీడీవో నాతి బుజ్జి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

దుర్గమ్మకు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం మురారి తోటలో వెలసిన దుర్గమ్మ వారి జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ సతీమణి మణెమ్మ, రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ సతీమణి వెంకటలక్ష్మి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. రంగంపేట మండలం వడిసీలేరుకు చెందిన పాల శివరామకృష్ణ (వడిసి లేరు కృష్ణ) జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, రాజనగరం ఎమ్మెల్యే బత్తుల బాలరామకృష్ణ, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ విజయం సాధిస్తే అమ్మవారికి మొక్కులు తీర్చుకుంటానని మొక్కుకుని బుధవారం ఆ మొక్కులు తీర్చుకున్న సందర్భంగా ఎమ్మెల్యేల శ్రీమతులు విచ్చేసారని కృష్ణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట, రాజానగరం, కాకినాడ రూరల్ ఎమ్మెల్యేలు కూడా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పద్మశ్రీ, కూడా చైర్మన్ తుమ్మల బాబు, జిల్లా విభిన్న ప్రతిభా వంతుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర, ఉప్పల పాడు సర్పంచ్ అడబాల అంజనేయులు, జ్యోతుల సత్యమూర్తి అధిక సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు.

ముగ్గురి నిందితులు అరెస్టు

విశాలాంధ్ర - కాకినాడ రూరల్ : హింసాత్మక దాడికి పాల్పడిన ముగ్గురు నిందితులను సర్పవరం పోలీసులు అరెస్ట్ చేశారు. ఏప్రిల్ 1న పేంకేవారి కాలనీ, పాత గైగోలుపాడు ప్రాంతంలో హింసాత్మక ఘటన జరిగింది. వైన్ షాప్ వద్ద ఇద్దరు వ్యక్తుల మధ్య ఘర్షణ జరిగింది. దీంతో సర్పవరం ఎస్ఐ శ్రీనివాస్ కుమార్ నేతృత్వంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. బుధవారం నిందితులు పాలిక రమేష్, దాసరి రాజు, గంజా దుర్గాప్రసాద్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

డాక్టర్ డిఎస్ నకారే జయంతి

విశాలాంధ్ర-దేవరపల్లి: ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులకు పెన్షన్లు విధానం ప్రవేశపెట్టి విశ్రాంత ఉద్యోగులకు మార్గదర్శకులుగా నిలిచిన ఘనత స్వర్గీయ డిఎస్ నకారేకు దక్కిందని దేవరపల్లి మండల ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నేతలు పేర్కొన్నారు. దేవరపల్లిలో ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో డాక్టర్ డిఎస్ నకారే జయంతి నిర్వహించారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పప్పు వెంకట రామారావు గౌరవాధ్యక్షుడు కేశి రాజు సీతారామయ్య గద్దె కృష్ణారావులు మాట్లాడుతూ నకారే పోరాటం వలన విశ్రాంత ఉద్యోగులకు పెన్షన్ విధానం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. నకారే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం నేతలు పప్పు వెంకట రామారావు గౌరీ అధ్యక్షుడు కేశిరాజు సీతారామయ్య గద్దె కృష్ణారావు సయ్యద్ అలీ ఈదుపుగంటి నాగేశ్వరరావు బండి సూర్య ప్రకాశరావు సయ్యద్ అలీ చర్ల సూర్య నారాయణమూర్తి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వాష్ ఇనిస్టిట్యూట్ సేవలు అభినందనీయం

విశాలాంధ్ర - అనపర్తి : వాష్ ఇనిస్టిట్యూట్, ఐటిసి/ఎఎస్‌కె చేస్తున్న సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే నల్లమిల్లి రామ కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం బలభద్రపురం అంగన్వాడి సెంటర్ 85లో రూ.4 లక్షల 60 వేల 350 నిధులతో మౌలిక వసతులు (టాయిలెట్, హ్యాండ్ వాష్) అంగన్వాడీ భవన మరమ్మతులు, కాంపౌండ్ వాల్ ఎమ్మెల్యే నల్లమిల్లి ప్రారంభించారు. ఎంపీపీ తేతలి సుమ, వాష్ ఇనిస్టిట్యూట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ జి లోక రాజు, సిబ్బంది, అంగన్వాడీలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

IN THE COURT OF THE IIND ADDL DISTRICT JUDGE, AMALAPURAM
ARB E.P.No. 773/2023
AC.No. 114/2022

Between:
M/s. CHOLAMANDALAM INVESTMENT AND FINANCE COMPANY LIMITED, (Formerly known as Cholamandalam DBS finance Limited) Dare House, 1st floor, No.2, N.S.C. Bose Road, Chennai-600001, Represented by its Power of Attorney Holder Vastrala S K Prakash, S/o. Satyanarayana ...D.Hr/Claimant
And
Lakshmikanth Kadali and another...
...J.Drs/Respondents

1st JDR:Lakshmikanth Kadali, S/o. Lovaraju Aged 40years, R/o.D.No. 6-165, Janagattu, Manepalli, P.Gannavaram Mandal, D.B.R.A.K.Dist.

The above named Dhr Company has instituted the above E.P. against the you, and the same stands posted to **17/04/2025 at 10:30 A.M.** for your appearance, you are hereby required to appear personally or through advocate attend before this Hon'ble court on **17/04/2025 at 10:30 A.m.** and file your objections in your if any, failing which the matter will be heard and determined in your absence exparte as per law.

"BY THE ORDERS OF THE HON'BLE COURT"

Gundabattula Bala Ravi Teja
Amalapuram Advocate, Amalapuram
Dt. 09-04-2025 Cell.9533627779

అభివృద్ధి పనులు ప్రారంభం

విశాలాంధ్ర - జగ్గంపేట : మండలంలోని రాజపూడి, గోవిందపురం, వెంగయమ్మపురం, మల్లిసాల గ్రామాలలో రూ.90 లక్షలతో నిర్మించిన అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రారంభోత్సవాలు చేశారు. బుధవారం పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహించి తొలుతగా రాజపూడిలో నూతనంగా నిర్మించిన గోకులం షెడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీసీ రోడ్లు నిర్మించుకోవడం జరుగుతుందన్నారు. దానిలో భాగంగా రాజపూడిలో రూ.20 లక్షలు, గోవిందపురంలో 20 లక్షలు, వెంగయమ్మపురంలో 20 లక్షలు, మల్లిసాలలో 30 లక్షల రూపాయలతో నిర్మించిన సిమెంట్ రోడ్లను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. అభివృద్ధితోపాటు సంక్షేమాన్ని అందిస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి అడపా వెంకటలక్ష్మి, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, సర్పంచులు బుసాల విష్ణు, ఉప్పలపాటి బుల్లబులు, కమ్మిల వెంకటేశ్వరరావు, సర్వసిద్ధి సూక రత్నం లక్ష్మణరావు, టిడిపి నాయకులు ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, ఉంగరాల రాము, రేఖబుల్లి రాజు, పైడిపాల సూరిబాబు, కమ్మిల దుర్గాప్రసాద్, పంచాయతీరాజ్ డిఇ ఉమాశంకర్, ఎంపీడీవో చంద్రశేఖర్, ఏఈ నారాయణమూర్తి, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

చేతల ప్రభుత్వం : ఎమ్మెల్యే బత్తుల

విశాలాంధ్ర - సీతానగరం: ఇది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అన్నారు. బుధవారం మండలంలో సీతానగరం, రఘుదేవపురం, పురుషోత్తపట్నం, ముగ్గళ్ల గ్రామాల్లో సీసీ రోడ్లకు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, భాజపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి నిరుకొండ వీరన్న చౌదరి, మాజీ ఎమ్మెల్యే తనయుడు పెందుర్తి అభిరామ్ ముఖ్య అతిథులుగా నూతన రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రఘుదేవపురం నుంచి ముగ్గళ్ళ వరకు రూ.3. 25 కోట్లతో సిమెంట్ రోడ్డు, పురుషోత్తపట్నం నుండి సీతానగరం గ్రామం వరకు రూ.10. 20 కోట్లతో సిమెంట్ రోడ్డు శంకుస్థాపన చేశారు. సీతానగరం ప్రధాన రహదారి, రైతుల పంట నష్టం, పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం రైతులకు పరిహారం వంటి సమస్యలు త్వరలోనే పరిష్కారం అవుతుతాయన్నారు. బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గుంతల లేని రోడ్లను చేసిందని, ఇప్పుడు కొత్త రోడ్లకు శంకుస్థాపన చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నా సేన నా వంతు కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి, తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ భారతి, పంచాయతీ రాజ్ డి ఈ దుర్గా ప్రసాద్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లపై కౌలు రైతులు నిరసన

విశాలాంధ్ర - కాకినాడ : రామచంద్రపురం నియోజవర్గం కాజులూరు మండలంలో ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వళ్లు రాజబాబు ఆధ్వర్యంలో కోలంక పంట కాలువ వద్ద 'మా ఇంటికి స్మార్ట్ మీటరు వద్దు, పాత మీటర్లే చాలు' అంటూ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా, జిల్లా కార్యదర్శి వళ్లు రాజబాబు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కరెంటు బిల్లుల్లో పెంచిన చార్జీలు ప్రజలు కట్టలేక పోతున్నారని, ఇప్పుడు స్మార్ట్ మీటర్లను అమలు చేసే ప్రయత్నంలో ఉందని అదేవిధంగా గత ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్న కారణంగా, ప్రస్తుత ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు అమలు చేయడానికి సిద్ధమైందన్నారు. స్మార్ట్ మీటర్ల వల్ల ప్రజలు చేసే రీఛార్జ్ ఇబ్బంది గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో బోండా దొరబాబు, బోండా వెంకన్న బాబు, పెద్దిరెడ్డి వెంకటేశ్వర్లు, బూరెల సూరిబాబు, బూరెల్ల పల్లపురాజు, రైతులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక రవాణాపై వివాదం

విశాలాంధ్ర - సీతానగరం: అక్రమ ఇసుక రవాణాపై చెలరేగిన వివాదం. మండలంలో ముగ్గళ్ళ గ్రామ పంచాయతీ పరిధిలో గత కొద్ది నెలలుగా అడ్డూ అదుపు లేకుండా ఎటువంటి అనుమతులు లేకుండా యదేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా సాగుతుంది. ర్యాంపులో బుధవారం తాజాగా మరో వివాదం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే రఘుదేవపురం గ్రామానికి చెందిన ఇసుక ట్రాక్టర్ ఇసుక కొరకు ముగ్గళ్ళ ర్యాంపుకు వెళ్ళగా అదే గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్లు ఈ ర్యాంపు మాకు మాత్రమే సొంతం అని లోడింగ్ అయినా ఇసుకను ర్యాంపులో దింపి వేశారు. దీంతో కొద్ది సేపు ర్యాంపులో ఇరు వర్గాల మధ్య గొడవ చేసుకొంది. అనంతరం ముగ్గళ్ళ గ్రామానికి చెందిన ట్రాక్టర్ రఘుదేవపురం రావడంలో అదే గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ మా గ్రామానికి వచ్చే హక్కు మీకు లేదు అని అలాగే మాకన్నా తక్కువ ధరకు ఇసుక రవాణా చేయడం వల్ల మాకు కిరాయిలు రావడం లేదు అని రఘుదేవపురం సచివాలయం 2 ఎదురుగా నడి రోడ్డు పై ట్రాక్టర్ నిలిపి వేసి గొడవకు దిగారు. దీంతో కొద్ది సేపు రోడ్డు పై రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన అక్కడకు చేరుకొని గొడవకు దిగిన రెండు ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇన్ని గొడవలు జరుగుతున్న పటిష్టమైన చర్యలు తీసుకోకపోవడం వల్ల ఈ రాంపులో వివాదాలు జరుగుతున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై తహసిల్దార్ శ్రీనివాస్‌ను వివరణ కోరగా మండలంలో వంగలపూడి, కాటవరం ఇసుక ర్యాంపులో తప్ప ఏ ర్యాంపు నుండి ఇసుకను రవాణా చేయడానికి ఎటువంటి అనుమతులు లేవని చెప్పారు.

ఆదిత్యలో కబడ్డీ పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయం 2024-25 విద్యా సంవత్సరం సంబంధించి అంతర్ విశ్వవిద్యాలయం పరిధిలో (ఇంట్రామ్యూరల్) కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ పోటీలు ప్రారంభోత్సవానికి యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సిలర్ డా ఎమ్ శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా ఎం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఈ టోర్నమెంట్‌లో పాల్గొనే క్రీడాకారులు స్నేహపూర్వక వాతావరణంలో పోటీలను ఆసక్తి కరంగా విజయవంతంగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రో వైస్ ఛాన్సిలర్ డా ఎస్ రమాశ్రీ, డీన్ ప్రొఫెసర్ వి సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ డా ఎన్ రవి విద్యార్థులు పాల్గొన్నారు.

కొణిదెల మార్కు శంకర్ త్వరగా కోలుకోవాలని పూజలు

విశాలాంధ్ర-దేవరపల్లి: ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చిన్న కుమారుడు కొణిదెల మార్కు శంకర్ త్వరగా కోలుకోవాలని దేవరపల్లి గ్రామ దేవత కడియాలమ్మ ఆలయంలో మంగళవారం రాత్రి గోపాలపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి డి సువర్ణ రాజు ఆధ్వర్యంలో దేవరపల్లి జనసేన నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కడియాలమ్మ ఆలయం అర్చకులు విష్ణుభట్ల రామారావు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్ డి సువర్ణరాజు, దేవరపల్లి జనసేన పార్టీ గౌరవాధ్యక్షుడు పసుపులేటి శివ, నాగ ప్రసాద్, జనసేన నాయకులు మాధవరపు వెంకటేశ్వరరావు, సిద్దా తాతబ్బాయి, దుగ్గిన గంగాధర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

యుపిఎస్ పెన్షన్ స్కీమ్ అడ్డుకోవాలి

విశాలాంధ్ర - కరప : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న యునైటెడ్ పెన్షన్స్ స్కీం వలన పెన్షనర్లకు ప్రమాదం ఉందని, కరప మండలం యూనిట్ అధ్యక్షులు ఎంవి రాఘవస్వామి పేర్కొన్నారు. కరప గ్రామం గంటాలమ్మ గుడి అంగన్వాడీ భవన్ పైఅంతస్తులు బుధవారం సమావేశం జరగగా ఈ సమావేశానికి ఆంధ్ర రాష్ట్ర రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు పిఎస్ఎస్ఎన్‌వి శాస్త్రి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రవ్యాప్తంగా పెన్షనర్స్ రంగాలన్నీ కదిలి రావాలని మన హక్కులు సాధించుకునేందుకు కలిసి పని చేయాలని ఆయన పేర్కొన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు పెద్దిరెడ్డి తాతారావు మాట్లాడుతూ పూర్వం ఓపిఎస్‌గా ఉండే పెన్షన్ రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్‌గా మార్చు చేస్తే కేంద్రం యుపిఎస్‌గా మార్పు చేసి పెన్షనర్ హక్కులను కాలరాస్తుందని ఆవేదన చెందారు. కేంద్ర ప్రభుత్వం మెడల వంచి ఒత్తిడి తీసుకువచ్చేలా రాష్ట్రవ్యాప్తంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్చి సుబ్రహ్మణ్యం, కుంచే సత్యనారాయణ, పిఎస్ఎస్‌విఎస్ శర్మ, ఆర్ పెద్ద సత్తిరాజు, వై వెంకట్ రాజు, పి నాగరాజు, వెంకటేశ్వర్లు శేషయ్య, సత్తిరాజు, ఎమ్‌వి రావు తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షంతో అన్నదాతల ఆందోళన

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండలంలో గత రెండు రోజుల నుంచి సాయంత్రం సమయంలో ఈదురుగాలులతో కూడిన అకాల వర్షం వలన మండలంలో అనేక గ్రామాలలో ధాన్యం కళ్ళాలు తడిసిపోయాయి చేతికి వచ్చిన పంట తడిసిపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గుండుగోలను కొవ్వూరు నేషనల్ హైవే పై దుద్దుకూరు గౌరీపట్నం కృష్ణం పాలెం ఎర్నగూడెం గ్రామాలకు చెందిన రైతులు ధాన్యాన్ని రోడ్డుపై ఆరపెడుతున్నారు. దీంతో అకాల వర్షం వలన ధాన్యంపై బలకాలు కప్పి జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. ఉదయం ఎండ సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో అకాల వర్షం రావటంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదే విధంగా మండలంలో కురుకూరు బంధపురం దుద్దుకూరు గ్రామాలలో అరటి తోటలు గాలికి ఒరిగిపోయాయి. దీనివల్ల తాము ఎంతో నష్టపోయామని అరటి రైతులు విచారణ చేస్తున్నారు. ఉద్యానవన అధికారులు అరటి పంట నష్టం అంచనా వేస్తున్నారు. మండలంలో 25 ఎకరాలలో అరటి పంట నష్టం జరిగిందని ప్రాథమిక అంచనా.

గ్యాస్ ధరలు తగ్గించాలని నిరసన

విశాలాంధ్ర-రాజమండ్రి: కేంద్ర ప్రభుత్వం ప్రజల పై మరో పిడుగు వేశారని సామాన్య ప్రజలు వాడుతున్న గ్యాస్ సిలిండర్‌పై 50 రూపాయలు పెంచడం ద్వారా మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఏపీ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పి లావణ్య విమర్శించారు. గ్యాస్ సిలిండర్ ధరలు పెరగడం పై ఏపీ మహిళా సమాఖ్య జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం స్థానిక క్వారీ సెంటర్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. సెంటర్‌లో పొయ్యి వెలిగించి వినూత్నంగా నిరసన చేపట్టారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆంధ్ర ప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పి లావణ్య మాట్లాడుతూ దేశ ప్రజలపై కేంద్రం బాదుడు. అన్యాయం అన్నారు. ప్రపంచ వ్యాపితంగా పెట్రోల్ గ్యాస్ ధరలు తగ్గుతుంటే ఇక్కడమాత్రం పెరగడం బాధాకరం అన్నారు.- దేశ ప్రజలంతా శ్రీరామ నవమి పండుగను జరుపుకున్న మరుసటి రోజే కేంద్రం దేశ ప్రజల పై మరో పిడుగు వేసిందని అన్నారు ఈ పెంపు సామాన్య, మధ్య తరగతి ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ఊహించని షాకిచ్చిందని అన్నారు ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లపై పెంచిన ధరలు ఏప్రిల్ 8, 2025 నుంచి అమల్లోకి వస్తాయని కేంద్ర ప్రకటించిందం గమనార్హం అన్నారు 14.2 కేజీల ఎల్పీజీ సిలిండర్ 825.50 రూపాయల నుంచి 875 .50 రూపాయలకు పెరిగింది అన్నారు. ఇప్పటికే నిత్యావసర సరుకులు ఆకాశాన్ని అంటుతున్నాయిని ఇంటి పన్ను, నీటి పన్ను, ఇలా పన్నులతో సామాన్య ప్రజల పై భారం పెరిగింది.ని - రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పోటీ పడి ప్రజల పై భారాలు వేస్తున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ధరలను పెంచకుండా చూడాలసిన బాధ్యత చంద్రబాబు కు ఉందన్నారు. పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలిని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కొండావతి, నాయకురాలు మంగ భారతి సుజాతమ్మ అప్పాయమ్మ పాల్గొన్నారు.

ప్రభుత్వ బదిరుల పాఠశాలకు ఆర్వో వాటర్ ప్లాంట్

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ వాకలపూడి యూనివర్సెల్ బయోఫ్యూయల్స్ వారు కాకినాడ సాంబమూర్తినగర్‌లోని ప్రభుత్వ బదిరుల పాఠశాలకు గంటకు 500 లీటర్లు సామర్థ్యం గల ఆర్వో వాటర్ ప్లాంట్ సుమారు రూ.2 లక్షలు సీఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారులు, బదిరుల పాఠశాల ప్రధానోపాధ్యులు, కాజులూరు మండల విద్యాధికారి డి డేవిడ్, యూనివర్సెల్ బయోఫ్యూయల్స్ జనరల్ మేనేజర్ కె వసంత్, సంస్థ సిబ్బంది పాల్గొని బదిరుల పాఠశాల పిల్లలతో కలిసి బుధవారం ఈ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భముగా పాఠశాలకు మౌలిక సదుపాయం సురక్షిత తాగు నీరు అందించినందుకు యూనివర్సెల్ బయోఫ్యూయల్స్ యాజమాన్యమునకు పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ పాఠశాలకు నాడు-నేడు ద్వారా ఏవిధమైన నిధులు కేటాయింపు జరగక మౌలిక వసతులు కల్పించబడలేదని, యూనివర్సల్ బయోఫ్యూయల్స్ యాజమాన్యం సురక్షిత మంచినీరు ప్లాంట్ ఇవ్వడం హర్షనీయమని విద్యాధికారులు తెలియచేసారు. సంస్థ జనరల్ మేనేజర్ వసంత రావు మట్లాడుతూ వాటర్ ప్లాంట్ ఇవ్వడమే కాకుండా, అవసరమైన మైంటెనెన్సు బాధ్యత కూడా తామే చేపడతామని ఆయన హామీ ఇచ్చారు.

ఘనంగా పొన్నవాహనంపై గ్రామోత్సవం

విశాలాంధ్ర - ఆత్రేయపురం : వాడపల్లి వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో భాగంగా బుధవారం ఉదయాన్నే స్వామి వారికి అర్చకులు వేకువ జాము నుండి మేలు కొలుపు, కార్యక్రమాలను పండితులు ఖండవల్లి ప్రసాదాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. రాత్రి 8 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి పొన్న వాహన సేవలో కొలువు తీరారు. ఈ సందర్భంగా స్వామివారి గ్రామోత్సవం జరిగింది. కార్యక్రమంలో వేలాది మంది యాత్రికులు పాల్గొన్నారు. యాత్రికులకు ఇబ్బందులు తలెత్తకుండా క్యూలైన్లో వేచి ఉండేందుకు అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలను కల్పించినట్లు ఆలయ డిసి నల్లం సూర్య చక్రధర్ రావు తెలిపారు. పగటి ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నందున ఆలయం మాడవీధులలో ప్రదర్శన చేసుకునే భక్తులకు ఇబ్బంది తలెత్తకుండా కార్పెట్లు, టెంట్లు ఏర్పాటు చేశారు. ఆలయం ఆవరణలో భక్తులను వివిధ కళారూపాలు. ఆకట్టుకున్నాయి.

వృధాగా పోతున్న తాగునీరు...

విశాలాంధ్ర - రాజోలు : మండల కేంద్రం మలికిపురంలోని ఎత్తు వంతెన దగ్గర మెయిన్ పైప్ లైన్ పగిలి మూడు రోజులుగా నీరు వృధాగా పోతుంది. దీంతో స్థానిక ప్రజలు RWS అధికారులకు సమాచారం అందించి సమస్యను తక్షణమే పరిష్కరించాలన్నారు. ఈ సమస్య పరిష్కరించకపోతే ఈ పైప్ లైన్ నుండి తాగునీరు సరఫరా అయ్యే గ్రామాలకు నీటి సరఫరాకు ఆటంకం ఏర్పడుతుందని స్థానిక ప్రజలు అంటున్నారు.

ఆధార్‌ను రిజిస్ట్రేషన్ చేయించండి : కలెక్టర్

విశాలాంధ్ర - కాకినాడ : జిల్లాలో 0-6 సంవత్సరాల మధ్య ఉన్న చిన్నారులకు వెంటనే ఆధార్ రిజిస్ట్రేషన్ చేయించాలని, ఆధార్ నంబర్ లేని చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టిక ఆహార సేవలు నిలిపివేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్, స్త్రీ, శిశు అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ అధికారి, సీడీపీవోలు, పోస్టల్, సీఎస్సీ, ఆధార్, జీఎస్డబ్ల్యూఎస్ అధికారులతో ఆరు సంవత్సరాల లోపు చిన్నారులకు ఆధార్ రిజిస్ట్రేషన్, ఆధార్ నమోదు క్యాంపులు నిర్వహణ ఇతర అంశాలపై జిల్లా కలెక్టర్.. అధికారులతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టిక ఆహారం పొందుతున్న 0-6 చిన్నారులకు తప్పనిసరిగా ఆధార్ రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. ఆధార్ నెంబరు లేని చిన్నారులకు రానున్న మే నెల నుంచి అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహార సేవలను నిలిపివేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. ఆధార్ రిజిస్ట్రేషన్ కొరకు ప్రత్యేక క్యాంపుల నిర్వహణకు షెడ్యూల్ విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. సీడీపీవోలు, పోస్టల్, ఆధార్ రిజిస్ట్రేషన్ కోఆర్డినేటర్స్ సమన్వయంతో పనిచేసి ఈ ఆధార్ క్యాంపు నిర్వహణ సజావుగా సాగేలా చూడాలన్నారు. సమావేశంలో ఐసీడీఎస్ పీడీ కె విజయ కుమారి, వివిధ ప్రాంతాల సీడీపీవోలుబీ పోస్టల్ ఆధార్ మానేజర్ రాజు కుమార్, సీఎస్ఈ ఆధార్ మానేజర్ ఆదిత్య, జీఎస్డబ్ల్యూఎస్

సీఎం చంద్రబాబును కలిసిన రాజోలు ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రాజోలు : అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన అంతర్వేది శ్రీ లక్ష్మి నరసింహస్వామి కళ్యాణానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం మెరుగైన రోడ్డు సదుపాయం కల్పించడానికి యాభైకోట్ల వ్యయంతో మూడు రోడ్లు నిర్మించాలనే ప్రతిపాదనను సీఎం చంద్రబాబు నాయుడుకు యిచ్చారు. సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే దేవ బుధవారం తెలిపారు.

అందుబాటులో విత్తనాల కిట్లు

విశాలాంధ్ర - తాళ్ళరేవు : కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలం పి మల్లవరం పంచాయతీలో APCNF (రైతు సాధికార సంస్థ) సిబ్బంది కృషి అమృత్ గోవు ఆధారిత ప్రకృతి వ్యవసాయ క్షేత్ర రైతు ధూళిపూడి వెంకటరమణ (బాబి) పర్యవేక్షణలో ప్రావీణ్యా (ప్రీ మాన్ సూన్ డ్రై సోవింగ్) 24 రకాల భూసారాన్ని పెంచే విత్తనాలు కిట్లు (5కేజీలు) సిద్ధం చేశారు. దాళ్వా పంట అనంతరం వర్షాలు ముందు ఈ విత్తనాలు పంట చేలలో వేయడం వలన ఇప్పటి వరకూ కలుషిత మైన భూమిని కొంచెం కొంచెం కాపాడుతుందన్నారు. అదేవిధంగా పంటలు దిగుబడి పెరుగుతుంది, ఈ విత్తనాలు వలన అదనపు ఆదాయంసమకూరుతుంది. రైతులు భూమాతను పరిరక్షించుకుంటూ ప్రకృతి వ్యవసాయం చేయడానికి ప్రాధాన్యత ఇవ్వాలి అని ధూళిపూడి వెంకటరమణ అన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ ధనలక్ష్మి, యూనిట్ ఇన్చార్జి సతీష్, ఐసీఆర్పిలు వాడపల్లి, వెంకటలక్ష్మి, భవానీ, చిరంజీవి, రైతులు విళ్ళ సత్యనారాయణ, రాయుడు సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

సీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలన

మంత్రి కొలుసు పార్థసారధి

విశాలాంధ్ర-ఆగిరిపల్లి : ఈనెల 11వ తేదీన ఆగిరిపల్లిలో పలు కార్యక్రమాల్లో రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు పాల్గొంటా రని ఈ సందర్భంగా నిర్వహించే ప్రజా వేదిక సభకు ప్రజలు స్వచ్ఛం ధంగా హాజరై విజయవంతం చేయాలని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి పిలుపునిచ్చారు. బుధవారం ఆగిరిపల్లిలో ముఖ్య మంత్రి పర్యటన ఏర్పాట్లును జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె.పి.ఎస్. కిషోర్,జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, నూజివీడు సబ్ కలెక్టర్ స్మరణ్ రాజ్ తదితర అధికారులతో కలిసి రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 11వ తేదీన ప్రముఖ సంఘ సంస్కర్త సామాజిక న్యాయంకోసం పోరాటం చేసిన గొప్ప యోధుడు, సాంఘిక అరాచకాలు ఎక్కువగా ప్రబలిన రోజుల్లో కూడా ధైర్యంగా బడుగు,బలహీన,అణగారిన వర్గాల కోసం మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి ని ఆగిరిపల్లిలో రాష్ట్రస్థాయి కార్యక్రమంగా నిర్వ హించడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా పూలే ఆశించిన ఆశయాలు కోసం,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం,బలహీన వర్గాల కుటుంబాల కోసం మంచి భవిష్యత్ ఏర్పాటు చేయాలనే ఆలోచనతో అహర్నిశలు శ్రమిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈనెల 11వ తేదీన నూజివీడు నియోజకవర్గం ఆగిరిపల్లిలో పర్యటించనున్నట్లు మంత్రి పార్థసారధి చెప్పారు.ప్రజా వేదిక సభ అనంతరం 5వేల మంది కార్యకర్తలతో ముఖ్యమంత్రి సమావేశమై తగు మార్గనిర్దేశం చేస్తారని మంత్రి కొలుసు పార్థ సారధి తెలిపారు.

డిఎన్నార్ పరీక్షా ఫలితాలు విడుదల

విశాలాంధ్ర-భీమవరం: డిఎన్నార్ కళాశాల డిగ్రీ 6వ సెమిస్టర్ పరీక్ష ఫలితా లను కళాశాల పాలకవర్గ అధ్యక్షుడు గోకరాజు నరసింహరాజు, సెక్రటరీ, కరస్పాండెంట్ గాదిరాజు బాబు విడుదల చేశారు. ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాట సమయంలో ఏర్పడిన తమ విద్యా సంస్థలు ఎటువంటి లాభాపేక్ష లేకుండా ఉత్తమ విద్యా బోధనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎందరో మేధావులను సమాజానికి అందించా మన్నారు. ఘనత తమ కళాశాలకు ఉందని అన్నారు. ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్ది ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. బి.ఏ., బి.ఎస్సీ., బి.కాం(జనరల్), బి.కాం (కంప్యూటర్స్) విభాగాల్లో నూరు శాతం ఫలితాలు రావడం హర్షణీయమని తమ అధ్యపక బృందం సమిష్టి కృషి ఫలిత మని వారు తెలిపారు.కళాశాల పాలకవర్గ సభ్యులు పి.రామ కృష్ణంరాజు, అల్లూరి సురేంద్ర, కళాశాల ప్రిన్సిపాల్జి.మోజెస్, వైస్ ప్రిన్సి పాల్ డాక్టర్ కె.ఉషారాణి, సి. హెచ్.జె.సోమరాజు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జాని నేషన్స్ డి.శ్రీనివాస రాజు, అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ వి.చంద్ర శేఖర్ పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం : పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని పెన్షనర్ల సంఘ అధ్యక్షులు బి.హరి కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం స్థానిక పెన్షనర్ల సంఘ భవనంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా హరి కుమార్ మాట్లాడుతూ 2018 జులై 1 నుంచి రావలసిన డీఆర్ ఎరియర్స్‌ను చెల్లించాలన్నారు. 11వ పిఆర్సి ఎరియర్స్‌ను వెంటనే చెల్లించాలన్నారు .2019 జనవరి 12 నుండి అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ 7% నుండి 12% నుండి 15%కు రెస్టోరేషన్ చేయించాలన్నారు. ఎంప్లాయిస్ హెల్త్ కార్డులపై నగదు రహిత వైద్య పరీక్షలు నిర్వహించాల న్నారు. అన్ని రకాల వ్యాధులకు వైద్య సదుపాయాలు అన్ని హాస్పిటల్స్‌లో కలిగించాలన్నారు. ఈ సమావేశంలో దాసరి నాగేశ్వరరావు, వైవి సత్యనారా యణ, గరికిపాటి సుబ్రహ్మణ్య శర్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏపీ నిట్ వార్షిక క్రీడా దినోత్సవం

విశాలాంధ్ర- తాడేపల్లిగూడెం: విద్యార్థులు క్రీడల్లో రాణించటం ద్వారా ఖ్యాతి గడించటమే కాకుండా జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని అర్జున అవార్డుగ్రహీత, భారతీయ కబడ్డీ క్రీడాకారిణి రీతూ నేగి సూచించారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్)లోని ఫిజికల్ ఎడ్యుకేషన్ క్లబ్ ఆధ్వర్యంలో వార్షిక క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథి రీతూ నేగి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రీడల్లో రాణించి అంతర్జాతీయ క్రీడాకారుల స్థాయికి ఎదగాలన్నారు. లక్ష్యాన్ని చేరుకోవడానికి నిత్యం కఠిన సాధనతోపాటు ఆ ఆటపై చెప్పలేనంత ఇష్టాన్ని పెంచుకోవాలని తెలిపారు. తాను17 సంవత్సరాల నుంచి కబడ్డీ ఆడుతున్నానని, దేశం తరపున ఆడటాన్ని గర్విస్తున్నానన చెప్పారు. 2022 ఆసియా క్రీడల్లో భారతీయ కబడ్డీ జట్టుకు తాను కెప్టెన్ గా వ్యవహరించటంతోపాటు స్వర్ణ పతకం సాధించటం చాలా ఆనందానిచ్చిందని వివరిం చారు. గౌరవ అతిథి ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. క్రికెట్ క్రీడా చరిత్రలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సచిన్, ధోనీ స్ఫూర్తితో ప్రతి విద్యార్థి అంతర్జాతీయ క్రీడాకారుల స్థాయికి ఎదగాలని చెప్పారు. విద్యా ర్థులు చరవాణికే పరిమితం కాకుండా కొంత సమయాన్ని క్రీడలకు కేటాయిస్తే శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించుకో వచ్చని వివరించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు పతకాలు, జ్ఞాపికలను అంద జేశారు. ముందుగా జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్ర మాన్ని ప్రారంభించారు. డీన్ లు డాక్టర్ జి.రవికిరణ్ శాస్త్రి, డాక్టర్ కే.హిమ బిందు, డాక్టర్ జీబి వీరేష్ కుమార్, అసోసియేట్ డీన్ లు డాక్టర్ శీనివాసన్, డాక్టర్ కిరణ్ తీపర్తి పాల్గొన్నారు.

క్రైస్తవులు ఐక్యంగా ఉండాలి : పాల్‌రాజ్

– మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు పాల్‌రాజ్

నందిగూడెంలో సమావేశమైన సభ్యులు

విశాలాంధ్ర - గోపాలపురం : క్రైస్తవులంతా ఐక్యంగా ఉండాలని గోపాలపురం మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు రెవ.జి. పాల్‌రాజ్ అన్నారు. పాస్టర్ల సమావేశం మండలంలోని నందిగూడెం గ్రామంలో పాస్టర్.తలారి తిమోటి చర్చిలో ఫెలోషిప్ కార్యదర్శి డి.నిరీక్షణ్ నిర్మల్ కుమార్ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్‌రాజ్ మాట్లాడుతూ క్రైస్తవులు ఐక్యంగా ఉంటే ఎలాంటి శక్తులు దాడిచేయలేవని పిలుపునిచ్చారు. క్రైస్తవులు తమ హక్కులను కాపాడుకోవడానికి పాటుపడాలని అన్నారు. పరమతాన్ని విమర్శించవద్దని కోరారు. భారతీయులంతా సమానమే అన్న భావనతో ప్రతి క్రైస్తవుడు ఉండాలని చెప్పారు. చర్చిల్లో ఎద్దైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. గోపాలపురం మండలంలో ఉన్న పాస్టర్లు అందరికీ తన సొంత నిధులలో బీమా కట్టేందుకు గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు భరోసా ఇచ్చారని తెలిపారు. క్రైస్తవుల అభివృద్ధి ఎమ్మెల్యే పాటుపడుతున్నారని అన్నారు. ముఖ్య అతిథిగా వచ్చిన పాస్టర్ రవికుమార్ మాట్లా డుతూ పాస్టర్లంతా దేవుడు అప్పగించిన పనిని చిత్తశుద్ధితో పూర్తిచేయాలని చెప్పారు. మిషనరీలు దేవునికోసం ఎలా సేవ చేశారో ఆ విధంగా ప్రతి పాస్టర్ సేవ చెయ్యాలని చెప్పారు. పాస్టర్ ఫెలోషిప్ ఉపాధ్యక్షులు దండే బ్రెన్‌హాం, సీహెచ్.శామ్యూల్, కోశాధికారి కరుణాకర్‌రావులు పాల్గొన్నారు.

అకాల వర్షం..రూ.2 లక్షల ఆస్తి నష్టం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : మండలంలో బోడిగూడెం గ్రామానికి చెందిన జక్కు సీతామహాలక్ష్మి భర్త దుర్గారావులకు చెందిన పొగాకు బ్యారన్ పై భారీ వృక్షం పడిపోవడంతో రెండు లక్షల రూపాయల వరకు ఆస్తి నష్టం జరిగిందని బాధితులు పేర్కొంటున్నారు. బోడిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ గడ్డియ్య తెలిపిన వివరాల ప్రకారం, గత మూడు రోజుల నుంచి సాయంత్రం వేళలో వాతావరణంలో మార్పు రావడం వలన మంగళవారం సాయంత్రం వచ్చిన గాలి తుఫాన్ కారణంగా పొగాకు బ్యారన్లు పక్కన ఉన్న భారీ వృక్షం ఒక్కసారిగా బ్యారన్ పై పడిపోవడంతో, బ్యారన్ పై కప్పు విరిగి పోయి, ఉడుకుతున్న పొగాకు మొత్తం వర్షానికి తడచి పాడైపోయిం దని, సుమారుగా రెండు లక్షల రూపాయల వరకు రైతుకు నష్టం వాటిల్లిందని ఆయన తెలిపారు. బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని గడ్డియ్య కోరారు.

నేటి నుండి వంతెనపై రాకపోకలు నిలుపుదల

విశాలాంధ్ర-పాలకోడేరు : పాలకోడేరు మండలం గొల్లల కోడేరు, నవుదూరు రోడ్డులో గల గొంతేరు డ్రైన్ పై ఉన్న వంతెన శిథిలావస్థకు చేరడంతో కాంక్రీట్ పునః నిర్మాణం వర్క్ చేయుటకు ఆ వంతెన పై వాహన ములు తిరుగుట నిషేధించడం అయినదని రోడ్లు మరియు భవనాల శాఖ ఇంచార్జ్ కార్య నిర్వాహక ఇంజనీర్ రామరాజు ఒక ప్రకటనలో తెలిపారు. వంతెన పనులు నేటి నుంచి ప్రారంభమవుతాయని కావున ఈనెల 30వ తారీకు వరకు వాహనాల రాకపోకల నిషేధించినట్టు తెలిపారు. పాల కోడేరు నుంచి వచ్చే వాహనాలు కుముదవల్లి, భీమవరం భీమవరం మీదుగా వెళ్లాలని, గొల్లలకోడేరు నుండి పాలకోడేరు వెళ్ళు వాహనాలు భీమవరం, కుముదవల్లి మీదుగా వెళ్లాలని వాహనదాలకు సూచించారు.

అంగరంగ వైభవంగా రఘునాథుని కళ్యాణ మహోత్సవం

విశాలాంధ్ర-నూజివీడు: రఘునాథ స్వామి తిరు కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా రఘు నాథ స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని బుధవారం రాత్రి అంగరంగ వైభవంగా నిర్వహిం చారు. వేద మంత్రచరణల నడుమ గొల్లపల్లి రఘునాథ్ స్వామి వారికి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. సాంప్రదాయ ప్రకారం శ్రీరామనవమి అనంతరం మూడవరోజు పురస్కరిం చుకొని రఘునాథుని కళ్యాణం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది.ఈ కళ్యాణ మహోత్సవానికి భద్రాచలం నుంచి తలంబ్రాలను తీసుకువచ్చి అనంతరం కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తారు.రాత్రి 9 గంటలకు ప్రారంభమైన కళ్యాణ మహోత్సవం ఆలయ ప్రధాన అర్చకులు కట్ట సంతోష్ రోహిణి కుమార్ ఆధ్వర్యంలో అర్ధరాత్రి వరకు కొనసాగగా కళ్యాణాన్ని తిలకించేదుకు నూజివీడు నియోజకవర్గంలోని నూజివీడు, ఆగిరిపల్లి, ముసునూరు, చాట్రాయి మండలాల నుంచి భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు. మహోత్సవాలను దేవాదాయ ధర్మాదాయ శాఖ ఈవో నల్లూరి సతీష్ కుమార్ తదితరులు పర్యవేక్షించారు. కాగా కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని భక్త బృందం ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఆరోగ్య కేంద్రాల్లో రోగులకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి: గీతా బాయి



విశాలాంధ్ర - గణపవరం: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రోగులకు అసౌ కర్యం కలగకుండా ఆరోగ్య సిబ్బంది చర్యలు తీసుకోవా లని పశ్చిమగోదావరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గీతాబాయి అన్నారు. బుధవారం గణపవరం మండలం పిప్పర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆకస్మికంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రం, వార్డు ఫార్మసీ ల్యాబ్ అన్నింటిని క్షుణంగా పరిశీలించారు. అనంతరం వైద్యాధికారి డాక్టర్ సంతోష్ రెడ్డిని ఆరోగ్య కేంద్రం ప్రగతిని పరిశీలించి, సంక్రమిత ,అసంక్రమిత వ్యాధుల సర్వే ఏ విధంగా ఫీల్డ్ లో జరుగుతుందని ఆరా తీశారు. ప్రతినెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవాలు పెంచాలని వచ్చిన రోగులకు ఏ విధమైన అసౌకర్యం లేకుండా రోగులను పరీక్ష చేసి మందులు ఇవ్వాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంతోష్ రెడ్డితో పాటు పబ్లిక్ హెల్త్ నర్స్ వి .అన్నకుమారి, స్టాఫ్ నర్స్, సిబ్బంది పాల్గొన్నారు.